25నుంచి ఆగస్టు 15వరకు మెదడువ్యాపు నివారణ టీకా

-9నుంచి 15ఏళ్లు లోపు వారందరికీ వేసేలా చొరవ తీసుకోవాలి
-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

హైదరాబాద్,జూలై 23,ప్రభాతవార్త:

9నుంచి 15ఏళ్లలోపు పిల్లందరికీ మెదడువ్యాపు నివారణ (జెఈ)వ్యాక్సినేషన్ వందశాతం అందేలా చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళశారం కలెక్టరేట్ సమావేశమందిరంలో జపనీస్ ఎన్సెఫలిటీస్ (జేఈ) వ్యాక్సిన్‌పై మైనార్టీ మతపెద్దలు, ముఖ్య ప్రభావశీలులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదడువ్యాపు వ్యాధి నివారణకు జూలై 25నుంచి ఆగస్టు 15వరకు క్యాంపెయిన్ నిర్వహిసునతన్న నేపథ్యంలో ప్రభుత్వ, పాఠశాలలు, మదర్సాలు, అంగన్వాడీ కేంద్రాలు, యూపిహెచ్‌సి,బస్తీ దవాఖానాలు, కమ్యూనిటీ హాల్స్‌లల్లో ఈకార్యక్రమం జరగుతుందన్నారు. ఈసందర్భంగా ప్రతి ఏఎన్ఎంకు టార్గెట్ ఇవ్వాలని డిఎం అండ్‌హెచ్‌వోకు ఆదేశాలు జారీ చేశారు.ఈసమావేశంలో డాక్టర్ వెంకటి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఇలియాస్ అహ్మద్ , జిల్లా ఇమ్యూ నైజేషన్ అధికారి డాక్టర్ శ్రీనివాస్, మతపెద్దలు పాల్గొన్నారు.



హైదరాబాద్ వార్త

మూటల్లేవ్..!

-గ్రేటర్‌కు రిక్తహస్తం
-నిధులివ్వని నిర్మల బడ్జెట్

హైదరాబాద్,జూలై 23 ప్రభాతవార్త

కేంద్ర బడ్జెట్ గ్రేటర్‌వాసుల ఆశలను అడియాసలు చేసింది. కీలక ప్రాజెక్టులకు నిధుల కేటాయింపులు దక్కకపోవడం నిరాశ పరిచింది.మెట్రోకు నిధులు కేటాయింపులు జరగలేదు. అలాగే ఐటీ కారిడార్ ఊసే కనిపించలేదు. ఆర్ఆర్ఆర్‌కు నిధుల కేటాయింపులు జరగలేదు. మూసీ నది ప్రక్షళనపై ఈ బడ్జెట్‌లో ఎటువంటి ప్రస్తావన లేకపోవడం నగరవాసులపై నిర్మలమ్మ నీళ్లు చల్లింది.ఇక కీలకమైన జిహెచ్ఎంసి నిధులు లేక చెతికిలపడగా ఈ సంస్థకు నేరుగా పైసా కూడా కేటాయింపులు జరగలేదు. మన మెట్రో రెండో దశకు నిధులు కేటాయిస్తే నగరం నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి రాకపోకలు ఎంతో సులువయ్యేది.కానీ కేంద్రం ఏమాత్రం పట్టించుకోలేదు. మూసీ ప్రక్షాళన రెండోదశకు నమామి గంగ తరహాలో నిధులు విడుదల చేస్తారనుకున్నా..నిరాశ తప్పలేదు. కేంద్రం నిధులిస్తే మురికి కూపమైన మూసీని సుందరంగా మార్చాలని బల్దియా భావించింది. కానీ ఎలాంటి నిధులు విదల్చలేదు.మొత్తంగా చూస్తే గ్రేటర్ అభివృద్ధికి ఊతమిచ్చే అంశాలేవీ లేకపోవడం గమనార్హం. ఎప్పటిలాగే ఈసారి కూడా పలు వస్తువులపై సుంకాల తగ్గింపు, పెంపు చేపట్టారు. కొన్ని దిగుమతి చేసుకునే వస్తువులపై సుంకాలను పెంచారు. దీంతో ఆయా వస్తువుల ధరల్లో మార్పులు జరగనున్నాయి.దీంతో దుస్తులు, రంగు రాళ్లు, వజ్రాలు, మొబైల్ ఫోన్లు, మొబైల్ ఫోన్ చార్జర్లు, పెట్రోలియం ఉత్పత్తులకు అవసరమయ్యే కొన్ని రకాల రసాయనాలు, కాఫీ గింజలు తదితరవాటిపై ధరలు తగ్గనున్నాయి. ఇక గొడుగులు, ఇమిటేషన్ నగలు, లౌడ్ స్పీకర్లు, హెడ్‌ఫోన్లు, ఇయర్ ఫోన్లు, స్మార్ట్ మీటర్లు, సోలార్ సెల్స్, ఎక్స్‌రే మిషన్లు ఇలా తదితర వాటిపై ధరలు పెరగనున్నాయి. అలాగే గృహవాసులు,కొత్తగా ఇళ్లకొనుగోళ్ల వారికి ఈ బడ్జెట్‌లో రాయితీలంటూ ఏమీలేదు. రియాల్టర్లకు సైతం అంతగా

బడ్జెట్‌పై ప్రొఫెసర్ల ఆభిప్రాయాలు

ప్రొ.గాలి వినోద్‌కుమార్

బడ్జెట్‌లో మన రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఒ.యూ ప్రొ. గాలి వినోద్‌కుమార్ ఆరోపించారు. బడ్జెట్‌లో కేంద్రం విధ్యకు కెటాయింపులేవు. జాతీయ ప్రెజెక్టులు లేవని, ఏప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేదని, ఇండస్ట్రీయల్ కారిడార్‌కు నిధులు లేవన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఉసేలేదన్నారు. సామన్య ప్రజలకు కొంత ఊరటరిచ్చే బడ్జెట్ అయినప్పటికి రాష్ట్రానికి నిధులు కెటాయించకపోవడం విపక్షే అన్నారు. బిజేపీ ఇలా అయితే ఈ రాష్ట్రంలో ఎలా అధికారంలోకి వస్తదని ఆరోపించారు.

ప్రొ.చెన్నప్ప

ఈ బడ్జెట్ రాష్ట్రానికి పూర్తిగా నిరాశేకల్గించే విధంగా ఉందని ప్రొ.డి.చెన్నప్ప ఆరోపించారు. ఉద్యోగులకు తీవ్ర అన్యాయం చేసేవిదంగా బడ్జెట్ ఉందన్నారు. పన్నురాయితీలో మినహాయింపు ఇంకా పెంచితే బాగుండే అన్నారు. ఉద్యోగులకు 11 సంవత్సరాల నుంచి పన్ను రాయితీలో మినహాయింపు ఇవ్వడంలేదన్నారు. ప్రామాణికం రూ. 50వేల నుంచి 75 వేల వరకు పెన్షనర్లకు మాత్రం పెంచారని అదికూడ నూతన సరళీకృత పద్ధతిలో పన్ను మినహాయింపు ఉండటం సరికాదన్నారు. ఉద్యోగుల కు గృహరుణాల వడ్డీలపై గాని, పన్నుల స్లాబులో ఎలాంటి మార్పు లేదన్నారు. విద్యను పూర్తిగా పట్టించుకోపోవడం ధారణంగా ఉందన్నారు.

డా. ఆంజనేయులు

రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు పలువురు ఎంపీలున్నా కేంద్రం బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం ధారుణంగా ఉందని డా. ఆంజనేయులు ఆరోపించారు. బీహార్, ఏపీకి నిధులు అధికంగా ఇచ్చి కనీసం మన రాష్ట్రం పేరును ఎక్కడ కూడా మాట్లాడకపోవడం విపక్షే అవుతుందని దీనిని అందరు ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంపై వివక్షమాపి ఏ విధంగా అధికారంలోకి వస్తుందని ఆరోపించారు. బిజేపీ ప్రభుత్వం ప్రతి సారి రాష్ట్రానికి నిధులు కేటాయించక ప్రజల ఆగ్రహానికి గురౌతూనే ఉందన్నారు.

ప్రొ.గడ్డం మల్లేశం

బడ్జెట్‌లో రాష్ట్రానికి నిధులు కెటాయించకపోవడం విపక్షే అవుతుందని, తెలంగాణ ప్రజలకు మరోసారి కేంద్రం తీవ్ర అన్యాయం చేసిందని ఒ.యూ ప్రొఫెసర్ గడ్డం మల్లేశం ఆరో పించారు. విద్యకు నిధుల్లేవు, ఐటీ కారిడార్ ఊసేలేదు. మెట్రోకు నిధులు లేవన్నారు. 17 మంది ఎంపీలున్నా బడ్జెట్‌లో రాష్ట్రానికి గుండు సున్నే ఇచ్చిందన్నారు. ఇది ప్రజలు గుర్తిం చుకుంటారన్నారు.

డాక్టర్ల బదిలీలు..రోగుల పడిగాపులు

-వైద్యుల బదిలీలతో సమస్యలు తప్పవా?
-గాంధీ, ఉస్మానియా, ఫీవర్,నిలోఫర్ ఆసుపత్రులలో వైద్యుల కొరత
-నిరుపేదలకు వైద్య సేవలు అంతంత మాత్రమే

హైదరాబాద్, జూలై 23 ప్రభాతవార్తః

అనుభవజ్ఞులైన వైద్యులను బదిలీ చేసినప్పటి వారి స్థానంలో ఎవరిని నియమించాలనే స్పష్టత లోపించింది. దీంతో పేదలకు అందే వైద్యం పట్ల సందేహాలు కలుగుతున్నాయి. డీఎంఈ పరిధి హైదరాబాద్ నుంచి దాదాపు 135 మంది నుంచి 140 మంది వరకు ప్రొఫెసర్‌లను బదిలీ చేశారు. ఇందులో ప్రధానమైన ఉస్మానియా, గాంధీ, ఫీవర్, నిలోఫర్‌లకు చెందిన వారు ఉన్నారు. వీరి స్థానంలో చాలా వరకు ఎవరి నియామకాలు పూర్తిస్థా యిలో జరుగలేదు. గాంధీ ఆసుపత్రి, గాంధీ మెడికల్ కాలేజీ, ఫీవర్ ఆస్పత్రి, ఉస్మానియా ఆసుపత్రి, ఉస్మా నియా మెడికల్ కాలేజీ, నిలోఫర్ ఆసుపత్రి, ఎంఎన్‌జే క్యాన్సర్ సెంటర్‌లోని పలు విభాగాలకు చెందిన ప్రొఫెసర్‌లు అసోసియేట్ ప్రొఫెసర్‌లు బదిలి అవుతుండగా వారి స్థానంలో ఎవరిని నియమించాలనే సందేహం నెలకొంది. ఆరు సంవత్సరాల కిందట బదిలీలు జరిపే క్రమంలో ఒకేచోట పనిచేసే వారికి 20శాతం బదిలీ చేయాలనే నిబంధనలు విధించారు. అంతే కాకుండా బదిలీ కోసం దరఖాస్తు చేసుకున్న వారితో కలిసి దాదాపు 40 శతం మంది బదిలీలు జరిగాయి. అలాగే తాజా నిబంధనల ప్రకారం ఒకేచోట 4సంవత్సరాలు పూర్తి చేసుకున్నవారి జాబితాను సిద్ధం చేసి మొదటి నుంచి వరుస క్రమంలో ఉన్నవారిని 40శాతం మందిని బదిలీ చేయడానికి నిర్ణయించారు. ప్రభుత్వ సీలింగ్ ప్రకారం పూర్తయినట్లుగా భావిం చవచ్చు. దీంతో బదిలికోసం అర్జీలు పెట్టుకున్నవారిని బదిలి చేయడానికి లేకుండా పోయింది. మొత్తం 40 శాతంలోనే దరఖాస్తులు చేసుకున్న వారిని కూడా పరిగణలోకి తీసుకుంటే బావుండేదని వైద్యులు అభిప్రా యపడుతున్నారు. అయితే అనుభజ్ఞులైన వైద్యులు బదిలిపై వెళుతున్న చోట చాలావరకు ఆయా విభాగాలు పూర్తిగా సిద్ధం కాలేదని తెలిసింది. అలాగే అవసరమైన చోట మాత్రం అనుభవజ్ఞులైన వైద్యులు లేకపోవ డంతో వైద్య సేవలు కుంటుపడే పరిస్థితి నెలకొంది. అంతే కాకుండా గాంధీ, నిలోఫర్, ఫివర్, ఎంఎన్‌జే, ఉస్మానియా మరికొన్ని ఆసుపత్రుల కాలేజీల నుంచి పెద్దసంఖ్యలో బదిలి జరుగడం వల్ల వైద్య సేవలపై తీవ్ర ప్రభావం పడే పరిస్థితి నెలకొననుంది. హైదరాబాద్‌లో పెద్దసంఖ్యలో సీట్లున్న కాలేజీల్లో అసోసియేట్, ప్రొఫెసర్‌ల తగ్గుతుందని, దీంతో మెడికల్ సీట్లపై తీవ్ర ప్రభావం చూపుతుందని వైద్య నివుణులు చెబుతు న్నారు. ఇప్పటికే గాంధీ ఆసుపత్రిలో ప్రసవాలు తగ్గుముఖం పట్టాయని, వీటిని పెంచాల్సిన ఆవశ్యకత ఏర్పడిదని తెలుస్తోంది. ఒకవేల ప్రసవాల సంఖ్య పెంచని పక్షంలో ఉస్మానియా ఆసుపత్రిలో ఉన్న జనరల్ సర్జరీ 40, గైనకాలజీ 60, పీడియాట్రిక్స్ 60 ఉండగా వీటిలో కూడా కోత పడే అవకాశాలు ఉన్నట్లు చెబుతున్నారు. ఇందుకు సబంధించి ఎన్ఎంసీ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసినట్లుగా తెలుస్తోంది. నెషనల్ మెడికల్ కమిషన్ ప్రొఫెసర్‌లు, అసోసియేట్ ప్రొఫెసర్‌ల అటెండెన్స్‌ను పరిశీస్తుంటుంది. రాష్ట్రవ్యాప్తంగా డీఎంఈ పరిధిలో దాదాపు 2వందల మంది ప్రొఫెసర్‌లు ట్రాన్స్‌ఫర్ అవుతుండగా వీరిలో 135 మంది హైదరాబాద్‌కు చెందినవారే. ఇందులో ఎంఎన్‌జే, ఉస్మానియా, గాంధీ, నిలోఫర్‌కు చెందివారే. అయితే ఇతర ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు వచ్చే వైద్యుల సంఖ్య కనీసం 30 మంది కూడా ఉండరని సమా చారం. దీంతో నగరంలో వైద్య సేవలు కుంటుపడే పరిస్థితులు ఏర్పడతాయని తెలుస్తోంది.

వైద్యుల కొరత ఏర్పడే విభాగాలు..

చికిత్సలలో ఎంతో ప్రత్యేకతలున్న విభాగాలలో వైద్యుల కొరత ఏర్పడనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో నుంచే కాకుండా చుట్టుపక్కల రాష్ట్రాలు, పలు జిల్లాల నుంచి ఎంతో ఖరీదైన, ప్రత్యేకమైన వైద్య సేవలు పొందాలంటే హైదరాబాద్ రావాల్సిందే. ఇప్పుడు రేడియాలజీ, ప్లాస్టిక్ సర్జరీ, రేడియోథెరపి, న్యూరో సర్జరీ, నెఫ్రాలజీ, న్యూరాలజీ, సైకియాట్రి, గ్యాస్ట్రోఎంటరాలజీ. కార్డియోథొరసిక్ సర్జరీ, ఫోరెన్సిక్, ఎండ్రోక్రైనాలజీ, డీవీఎల్, జనరల్ సర్జరీ, జనరల్ మెడిసిన్, గైనకాలజీ, మైక్రోబయాలజీ ఆర్థోపెడిక్, పీడియాట్రిక్స్ వంటి విభాగాల్లో నిష్ణాతులైన వైద్యులు బదిలీపై వెళుతున్నారు. వీరిస్థానంలో నగరానికి వచ్చేవారు అంతంతమాత్రమేనని తెలుస్తోంది.

రాజేంద్రనగర్‌లో చైన్ స్నాచింగ్ దొంగల అరెస్టు

-వివరాలు వెల్లడించిన డిసిపి శ్రీనివాస్

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న డిసిపి



దొంగల నుండి రికవరీ చేసిన బంగారం

హైదరాబాద్, జూలై 23, ప్రభాతవార్త:

వరుస చైన్ స్నాచింగ్‌కు పాల్పడుతున్న దొంగలను రాజేంద్రనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులు పాత నేరస్థులైన ముదావత్ పండు(36), ముదావత్ సేవ్యా(23)లుగా పోలీసులు గుర్తించారు.మంగళవారం రాజేంద్రనగర్ నగర్‌లోని డిసిపి కార్యాలయంలో క్రైమ్ డిసిపి నర్సింహా, ఎసిపి శ్రీనివాస్,ఇన్స్‌పెక్టర్లతో కలిసి డీసీపీ సీహెచ్.శ్రీనివాస్ వివరాలు వెల్లడించారు...ఈ నెల 16వ తేదీన రాజేంద్రనగర్‌లోని బద్వేల్ స్టాప్‌లో సిటీ బస్ కోసం ఎదురు చూస్తున్న మహిళ వద్దకు ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి హఠాత్తుగా ఆమె మెడలోంచి మూడున్నర తులాల మంగళసూత్రం తెంపుకుని పక్కనే ఉన్న హోటీ కల్చర్ యూనివర్శిటీ పొదల్లోకి పారిపోయారు. దాంతో స్థానిక పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు ఫిర్యాదు చేయడంతో పాటు, నిందితుల ముఖాలను గుర్తు పడతానని చెప్పడంతో రాజేంద్రనగర్ పోలీసులు రంగంలోకి దిగారు.ఈ క్రమంలో నిందితులు నాగర్‌కర్నూల్ జిల్లాలోని గుంటా తాండాకు చెందిన వారిగా గుర్తించి అరెస్ట్ చేశారు. రాజేంద్రనగర్‌లో 4 చైన్ స్నాచింగ్ నేరాలకు వీరు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. నిందితుల నుంచి రూ. 11.10లక్షల విలువ గల 15 తులాల బంగారం గొలుసులను స్వాధీనం చేసుకున్నారు. వారిపై గతంలో ఇళ్ళలోకి చొరబడి దోపిడీలు, చైన్ స్నాచింగ్‌లు, దాడులు వంటి వివిధ నేరాల్లో 39 కేసులున్నట్లు వెల్లడించారు. జైలు నుంచి విడుదలయిన ప్రతి సారీ వీరి ప్రవర్తన మారక నేరప్రవృత్తిని కొనసాగిస్తూ రాజేంద్రనగర్, షాద్‌నగర్, శంషాబాద్ పరిధుల్లో చోరీలు చేస్తున్నారని వెల్లడించారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి

-సానుకూలంగా స్పందించిన మంత్రి దామోదర రాజనర్సింహ



కార్మిక నేతల నుండి వినతిపత్రం స్వీకరిస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ

పంజగుట్ట, జూలై 23 (ప్రభాతవార్త):

నిమ్స్ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను సీనియారిటీ ప్రకారం రెగ్యులరైజ్ చేయాలని, ఇతర సమస్యలను పరిష్కారంచేయాలని కోరుతూ కార్మిక నాయకులు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలసి వినతిపత్రం సమర్పించారు. నిమ్స్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు ఎం.వెంకటేష్,ప్రధాన కార్యదర్శి ఇ.నర్సింహులు ఆధ్వర్యంలో యూనియన్ నేతలు మంగళవారం మంత్రిని కలసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు.తెలంగాణ రాష్ట్రానికేతలమానికంగా ఉన్న నిమ్స్ ఆసుపత్రిలో 1350 మంది కార్మికులు కాంట్రాక్ట్ పద్ధతిలో గత30,35 సంవత్సరాలనుండి పనిచేస్తున్నారని, ఈ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని గత ప్రభుత్వానికి విన్నవించుకున్నా ఫలితం లేకుండా పోయిందని వారు వాపోయారు.ఈ విషయంలో ప్రస్తుత ప్రభుత్వం సానుకూల దృక్పథంతో నిమ్స్ కాంట్రాక్ట్ కార్మికుల శ్రమ, అంకితభావాన్ని గుర్తించిసీనియారిటీ ప్రకారం రెగ్యులరైజ్ చేయాలని వారు కోరారు. రెగ్యరైజ్ చేసేలోపు నిమ్స్ యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికులకునేరుగా జీతాలు చెల్లించాలని వారు కోరారు. ప్రస్తుతం నిమ్స్ కాంట్రాక్ట్ కార్మికులకు పెరిగిన వీడీఏ పాయింట్స్‌తో కలుపుకునినెలకు (26రోజులకు) రూ.16237 ప్రతి కార్మికునికి గ్రాస్ శాలరీ ఇస్తున్నారన్నారు. దీని ప్రకారం ప్రతి కార్మికునికి రోజుకు624.54పై.ల వేతనం ఇవ్వాలి. కానీ జీవో 68 ప్రకారం రోజుకు 568.92 పై.లు చెప్పున నెలకు 14,792 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని కనీస వేతనం కంటే అదనంగా ఉన్న డబ్బు 1,445 రూ ఫిక్స్ అలవెన్స్‌గా ఇస్తున్నారన్నారు. ఒకే జీతాన్నిరెండు భాగాలు చేయడం వలన కార్మికులకు చాలానష్టం జరుగుతుందన్నారు. ఫిక్స్ అలవెన్స్ పేరుతో చూపిస్తున్న డబ్బునుకూడా గ్రాస్ శాలరీతో కలిపి ఇవ్వాలని వారు కోరారు.2023 సెప్టెంబరు కంటే ముందు ఉన్న వేజ్ స్ట్రక్చర్ పద్ధతిని కొనసాగించాలనా వారు మంత్రికి వినతి చేశారు. గతంలో ఒప్పుకున్న విధంగా రిటైరైన ఉద్యోగులకు కూడా నిబంధనల ప్రకారం సౌకర్యాలు కల్పించాలని, కార్మికులందరికీ కనీస వేతనం 26,000 ఇవ్వాలని వారు మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ వినతిని పరిశీలించిన మంత్రి దామోదర రాజనర్సింహ సానుకూలంగా స్పందించారని కార్మిక నాయకులు తెలిపారు.

ఎసిబి అధికారులు ఇటు వైపు ఓ సారి చూడరూ..

-కూకట్‌పల్లి జోన్ ఎస్ఈ, డిఇల కార్యాలయాల్లో రూ.కోట్ల వసూళ్ళ పర్వం
-వసూళ్ళ ఘనాపాటీలకు రూ.కోట్లలో అక్రమాస్తులు

కూకట్‌పల్లి జోన్ ప్రతినిధి, జూలై23, ప్రభాతవార్త:

జిహెచెంసి కూకట్‌పల్లి జోన్ సర్కిల్ సూపరిండెంట్ ఇంజనీర్ (ఎస్ఇ) కార్యాలయంతో పాటు సర్కిల్ 24,25,26, సర్కిళ్ళలోని డీఇల కార్యాలయాల్లో కొందరు అధికారులు అవినీతి, అక్రమ వసూళ్ళకు పాల్పడుతూ రూ.కోట్ల మేర గ్రేటర్ నిధుల్ని పక్కదారి పట్టిస్తూ రూ.కోట్లు స్వాహా చేస్తున్న అవినీతి తిమింగలాలపై అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) అధికారులు దృష్టిసారించడంలేదు. అభివృద్ధి పనులు పూర్తి చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడంలో సంబంధిత అధికారులు ముప్పతిప్పలు పెడుతున్నట్లు ఆరోపనలు ఉన్నాయి. అప్పగించిన పనులను సకాలంలో పూర్తిచేయాలని ఒత్తిడి చేసే అధికారులు బిల్లులు చెల్లించడంలో మామూళ్ళు ఇచ్చేంత వరకు ముప్పతిప్పలు పెడుతున్నారనే ఆరోపలు ఉన్నాయి. పూర్తయిన పనులకు నిధులు చెల్లించాలని కాంట్రాక్టర్లు కోరినప్పుడు పెద్దమొత్తంలో మామూళ్ళు ఇస్తేనే బిల్లులు పాస్ అవుతాయని డిమాండు చేస్తున్నట్లు తెలిసింది. కాంట్రాక్టర్లు చేసిన ప్రతి పనిపై సంబంధిత అధికారులకు మామూళ్ళు చెల్లించాల్సిందే. కింది నుంచి పై స్థాయి వదరకు 20శాతానికి పైగా వాటాలు చెల్లిస్తున్నట్లు సమాచారం. మామూళ్ళను పెద్దమొత్తంలో తీసుకుంటున్న ఇంజనీరింగ్ విభాగం అధికారులు కాంట్రాక్టర్ల తూతూ మంత్రంగా పూర్తయిన పనులను నాన్యత లేనప్పటికీ బిల్లులను మంజూరుచేస్తున్నారు. అభివృద్ధి పనులకు ఏటా కోట్లాది రూపాయల నిధుల్ని కేటాయిస్తున్నప్పటికీ కొందరు ఇంజనీర్లు అనేక అక్రమాలకు పాల్పడుతూ కోట్లాది రూపాయలను తమ జేబుల్లో వేసుకుంటున్నారు. కూకట్‌పల్లి జోన్ పరిధిలోని కుత్బుల్లాపూర్, గాజుల రామారం, కూకట్‌పల్లి సర్కిళ్ళలోని పలు ప్రాంతాల్లో కోట్లాదిరూపాయల నిధుతో చేపడుతున్న అభివృద్ధిపనుల్లో భారీ అవకతవకలు, అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. పనులు నాసిరకంగా ఉన్నప్పటికీ ఎస్ఇ, డీఇల కార్యాలయాల్లో కీలక అధికారులు పట్టించుకోకుండా పెద్దమొత్తంలో కమీషన్లు తీసుకుంటూ కోట్లాది రూపాయలను తమ జేబుల్లో వేసుకుంటున్నారు. ఎస్ఇ కార్యాలయంతోపాటు డీఇలు, ఏఇల కార్యాలయాల్లో పనిచేసే పై స్థాయి నుంచి కిందిస్థాయి వరకు రూ.కోట్ల మేర అక్రమార్జనకు పాల్పడుతున్నారు. వసూలు చేస్తున్న ఎ అవినీతి సొమ్మును అంతా కలిసి పంచుకుంటున్నారు. గ్రేటర నిధులను దోచుకోవడమే తమ విధి అన్నట్లుగా ఇష్టారాజ్యంగా దోచుకకుంటున్నారని బాహాటంగానే విమర్శలు వినిపిస్తున్నాయి. లక్షలు ముట్టచెప్పి పోస్టులను దక్కించుకున్న అధికారులు వడ్డీతో సహా రాబట్టుకునే విధంగా జేబులు నింపుకుంటున్నారు. జిహెచ్ఎంసి కమిషనర్ కార్యాలయం అండదండలతో అధికారమే పెట్టుబడిగా ఎస్ఈ, డీఇల కార్యాలయాల్లో కీలక అధికారులు చక్రం తిప్పుతున్నారు.

ప్రతి పనికొక రేటు పెట్టి తమ అవినీతి దందా

కొనసాగిస్తున్నారు. ఎంతో కొంత ఇస్తే కాదు అంటూ తాము అడిగినంత ఇవ్వాల్సిందేనంటూ పనులు చేయకుండా ముప్పతిప్పలు పెడుతున్నట్లు తెలిసింది.పైళ్ళను సకాలంలో క్లియర్ చేయకపోవడంతోపాటు పాలన గాడితప్పినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇంత అవినీతి జరుగుతున్నా (ఏసీబీ) దృష్టి సారించడం లేదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

ఎస్ఈ, డీఇల కార్యాలయాల్లో ఘనులు

కూకట్‌పల్లి జోన్ ఎస్ఈ కార్యాలయంలో కీలక బాధ్యతల్ని నిర్వహిస్తోన్న ఓ అవినీతి అదికారితో పాటు కుత్బుల్లాపూర్, గాజుల రామారం, కూకట్‌పల్లి సర్కిళ్ళలో విధులు నిర్వహించే కొందరు డీఇలు అక్రమాల ఘనులు, వీరిని ముద్దుగా అవినీతి సామ్రాట్‌లు అని అంటుంటారు. జోన్ ఎస్ఈ కార్యాలయంతోపాటు సర్కిళ్ళలో డీఇల కార్యాలయాల్లో విధులు నిర్వహించే కొందరు అవినీతికి కేరాఫ్ అడ్రస్ వారే. ఈ కార్యాలయాల్లో పనులు పూర్తిచేసిన కాంట్రాక్టర్ల బిల్లులు మంజూరు కావాలంటే ఎంతో కొంత ముట్టచెప్పకపోతే పనులు జరుగవన్న ఆరోపణలు ఉన్నాయి. ఎస్ఈ, డీఇల కార్యాలయాల్లో కీలక అధికారులు ఏఇలు, వర్క్ ఇన్స్‌పెక్టర్లలతో అక్రమ వసూళ్ళకు ప్పాలడుతూ జేబులు నింపుకుంటున్నారు. అనేక అవినీతి ఆరోపణలు ఉన్నా కమిషనర్ కార్యాలయం ఉన్నతాధికారుల అండతో ఇక్కడ తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. అక్రమ సంపాదనకు అలవాటుపడిన కూకట్‌పల్లి జోనల్ ఎస్ఇ కార్యాలయంలో ఓ కీలక అధికారితో పాటు డీఇల కార్యాలయాల్లో కీలక అధికారులు వీరు గతంలో పనిచేసిన ప్రతి చోట కూడా ఇలాగే వ్యవహరించినట్లు సదరు అధికారులపై విమర్శలు ఉన్నాయి. అవినీతి అక్రమాలతో రూ.కోట్లు సంపాదించిన వీరికి నగరం, శివార్లతోపాటు వారి స్వంత జిల్లాల్లో వారి కుటుంబ సభ్యుల పేరిట బందువులు, బినామీల పేరిట భారీగా రూ.కోట్ల విలువచేసే అక్రమాస్తులు ఉన్నట్లు ఆరోపనలు ఉన్నాయి.

వసూళ్ళ ఘనాపాటీలకు రూ.కోట్లలో అక్రమాస్తులు

పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు పరిష్కారం

-అడిషనల్ కలెక్టర్ లింగ్య నాయక్

చౌడపూర్ జూలై23,ప్రభాతవార్త : చౌడపూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్య నాయక్ సందర్శించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి ,ధరణి ద్వారా ధృవీకరించారు.మంగళవారం మండలానికి సంబంధించిన 35 మంది రైతుల రికార్డులను పరిశీలించి భూ సమస్యలను పరిష్కరించి ధరణిలో పొందుపరిచారు.అన్ని రకాల భూ సమస్యలను పరిష్కరిస్తామని అడిషనల్ కలెక్టర్ లింగ్య నాయక్ తెలిపారు.మిగిలిన పెండింగ్ సమస్యలను రికార్డులను పరిశీలించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డివో వాసు చంద్ర,,తహసీల్దార్ ప్రబులు,కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

పిఓబి భూసమస్యలను పరిష్కరించాలి

చౌడపూర్ జూలై23,ప్రభాతవార్త : చౌడపూర్ మండల పరిధిలోని నిషేధిత జాబితాలో ఉన్నటువంటి భూ సమస్యలను పరిష్కరించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్బటి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యా నాయక్‌కు వినతిపత్రం అందజేశారు.నిషేధిత జాబితాలో ఉన్న పట్టాదారులు భూమిని క్రయ విక్రయాలకు వీలుగా ఉండేలా పరిష్కారం చేయాలని,రైతుల సమస్యల గురించి అడిషనల్ కలెక్టర్‌కు వివరించారు.ఆర్డివో వాసుచంద్ర,తహసీల్దార్ ప్రభులుకు సమస్యలను వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి రాందాస్,గ్రామ కమిటీ అధ్యక్షుడు చెవ్వ యాదయ్య,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీమ్,వెంకటయ్య గౌడ్,శేఖర్,వెంకట్ ,యాదయ్య,గోపాల్, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

చౌడపూర్ జూలై23,ప్రభాతవార్త : చౌడపూర్ మండల పరిధిలోని విఠలాపూర్ గ్రామంలో మంగళవారం ఆన్‌లైన్‌లో నమోదు చేసిన సర్వే నెంబర్ ఆధారంగా పంటలను జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ పరిశీలించారు.వానాకాలంలో వేస్తున్న పంటలను రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి దగ్గర సర్వే నెంబర్ ప్రకారంగా నమోదు చేసుకోవాలని ఆయా పంటలను పరిశీలించి రాసాయన ఎరువులు,మండల వాడకంపై పలు సూచనలు చేశారు.అర్హులైన రైతులందరూ వ్యవసాయ విస్తరణ అధికారిని కలిసి రైతు భీమా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి విశ్వనాథ్,రైతులు పాల్గొన్నారు.

ఏ నిమిషానికి ఏమి జరుగునో...

-నందిగామలో గ్రామ సింహాలు హల్‌చల్

-అనుక్షణం భయం భయం

నందిగామ జూలై23,ప్రభాతవార్త : నందిగామ మండల కేంద్రంలో గ్రామ సింహాలు హల్‌చల్ చేస్తున్నాయి.ఎక్కడ చూసినా గ్రామ సింహాలు అగుపించడంతో జనం వణికిపోతున్నారు.మండల కేంద్రానికి సోమవారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో విక్టరీ ప్లే గ్రౌండ్‌లో షాద్‌నగర్ నుండి ప్రత్యేక వాహనంలో తెచ్చిన కొందరు గుర్తు తెలియని వ్యక్తులు కుక్కలను వదిలి వెళ్లినట్లు సమాచారం సుమారు 30కి పైగా వచ్చిన గ్రామ సింహాలను చూసిన గ్రామ యువకులు భయాందోళనకు గురయ్యారు.ఎక్కడి నుంచో తేచ్చిన ఈ కుక్కల్లతో గ్రామస్తులు,విద్యార్థులు,అప్రమత్తం కావాల్సిన అవసరం ఉంది.

పాఠశాల ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు

కురుమిద్ద ఉన్నత పాఠశాలలో ఆత్మీయ వీడ్కోల సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

యాచారం జూలై23,ప్రభాతవార్త : యాచారం మండల పరిధిలోని కురుమిద్ద ఉన్నత పాఠశాలలో సుమారు 12 సంవత్సరాలుగా పని చేస్తూ బదిలీ,పదోన్నతి పొంది ఇతర పాఠశాలకు వెళ్తున్న ఉపాధ్యాయులకు పాఠశాల ప్రస్తుత,పూర్వ విద్యార్థులు మంగళవారం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమ అధ్యక్షుడుగా వ్యవహరించిన ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తు పాండురంగారెడ్డి మాట్లాడుతూ...చక్కటి ఉపాధ్యాయులు పాఠశాలకు దూరం కావడం ఎంతో బాధగా ఉందని అన్నారు.ఎంతో మంది పేద విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు వారి మనసులో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు.ప్రధానోపాధ్యాయులు అచ్చుత్ రెడ్డి మాట్లాడుతూ....బదిలీ పొందిన ఉపాధ్యాయులు నూతన పాఠశాలలో మరింత చక్కగా రాణించాలని అన్నారు.ఈ సందర్భంగా బదిలీ పొందిన వెంకటేశ్వర రావు,అన్నపూర్ణ ,వెంకటాచారి,శోభారాణి పదోన్నతి పొందిన జగన్ మోహన్ ప్రస్తుత ,పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు.బదిలీ పొందిన ఉపాధ్యాయులు పాఠశాలకు 10వేల రూపాయలను విలువైన మైక్ సెట్‌ను బహుకరించారు.

కురుమిద్దలో అమ్మమాట అంగన్‌వాడీ బాట

యాచారం జూలై23,ప్రభాతవార్త : యాచారం మండల పరిధిలోని కురుమిద్ద గ్రామంలో అమ్మమాట అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్‌సిడిపిఓ శాంత శ్రీ,సూపర్‌వైజర్ తులసి అంగన్‌వాడీ ఆయతో కలిసి గ్రామంలోని చిన్నారులు ఇళ్లను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.లోప పోషణ గృహ సందర్శన కార్యక్రమంలో భాగంగా బరువు పెరగని చిన్నారులైనలను వీరు సందర్శించి వారికి కావలసిన సలహాలు సూచనలు సంబంధించిన ఆపదార్థాలు అందజేశారు.ఆధునిక యుగంలో చిన్నారుల తల్లిదండ్రులు పిల్లల పెంచడంలో ఎన్నో విషయాలు తెలుసుకోలేకపోతున్నారని అంగన్‌వాడీల ద్వారానే మెరుగైన ఆరోగ్యం పొందే అవకాశం ఉందని అంగన్‌వాడీ కేంద్రాల సభ్యులు చేసుకోవాలని కోరారు.

నాగారం మున్సిపాలిటీ అభివృద్ధికి పెద్దపీట

**కీసర,జులై23,ప్రభాతవార్తఃఃనాగారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి పెద్ద పీట వేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ కొకుట్ల చంద్రారెడ్డి అన్నారు.మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో తిరుమల రాఘవేంద్రనగర్‌లోని మారుతీ గార్డెన్స్ దగ్గన మున్సిపల్ సాదారణ నిధులు 11 లక్షల 50 వేల రూపాయలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కాలనీ ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించడమే తన లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో 5వ వార్డు కౌన్సిలర్ అన్నంరాజు లావణ్య శ్రీనివాస్,మారుతీ గార్డెన్స్ ఓనర్ చిన్న,కాలనీ సభ్యులు రమేష్,రవి,రంగనాయకమ్మ పాల్గొన్నారు.

ముదిరాజులకు రిజర్వేషన్ కల్పించి న్యాయం చేయాలి

కుల్కచర్ల జులై 23, ప్రభాతవార్త : ముదిరాజులకు న్యాయమైన రిజర్వేషన్లు కల్పించి ఆదుకోవాలని ముదిరాజ్ సంఘం మండల నలహాదారు గాదె మహిపాల్ ముదిరాజ్ మండల ట్రెజరర్ కాటన్‌పల్లి మహిపాల్ అన్నారు.మంగళవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల తహసీల్దార్‌కు ముదిరాజ్ సంఘం నాయకులు మెమోరాండమ్ సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన ముదిరాజులకు రిజర్వేషన్ డి నుండి ఎకు మార్చిన జివో ఎంఎస్ నం 15ను కాంగ్రెస్ పార్టి అభయహస్తం మేనిపెస్టో మరియు కామారెడ్డి బిసి డిక్లరేషన్ వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని వారు కోరారు.తెలంగాణ రాష్ట్ర మహసభ రిజిస్టర్ నెంబరు 24.1954కు 15 సంవత్సరాల క్రితం అప్పటి ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో ముదిరాజుల యొక్క స్థితిగతులు పరిశీలించి రాష్ట్ర అద్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఉద్యమాల నేపథ్యంలో ముదిరాజులను బిసి డి నుండి బిసి ఎ గ్రూపులోకి మార్చి జివో ఎంఎస్ నెం 15.2009 ద్వార మార్చడం జరిగిందని తెలిపారు.తెలంగాణ ప్రాంతంలో ముదిరాజులు అనేక సంవత్సరాలుగా సామాజిక విద్య ఆర్థిక ఉద్యోగ రంగాలలో వెనుకకు నెట్టివేయబడ్డారని రాష్ట్ర అవతరణ ఉద్యమంలో ముదిరాజులు ముందుండి పోరాటం చేసిన విషయం మరిచి పోరాదని తెలిపారు.ముదిరాజ్ జనాభాలో అత్యధికులు మత్స్యకార వృత్తి,తోటల పెంపకం పైన కావల్‌కారు తదితర రంగాల్లో ఆధారపడి విద్య ఉద్యోగ రంగాల్లోనే కాకుండా రాజకీయంగా కూడా వెనుకబడి ఉన్నారని తెలిపారు.గత ప్రభుత్వాలు ముదిరాజులకు తీవ్ర అన్యాయం చేశాయని వాగ్దానాలు ఇచ్చి నెరవేర్చడంలో మాత్రం అలసత్వం వహించాయని అన్నారు.ఇప్పటి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎన్నికల మేనిపెస్టోలో పొందు పరిచినట్టుగా కామారెడ్డి డిక్లరేషన్‌లో చెప్పినట్టుగా ఇప్పటికైనా ముదిరాజులకు న్యాయం జరిగేటట్లు కో ఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం 1000కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.అసంఘటిత రంగంలో కార్మికులుగా పనిచేస్తున్న వారికి గుర్తింపు కార్డులు ఇచ్చి ఆదుకోవాలని తెలిపారు.

కార్యక్రమంలో ముజా హిడ్సూర్ మత్స్యసహకార సంఘం అధ్యక్షుడు పోమాల అనంతయ్య, కుస్మస ముద్రం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మహమ్మదాబాద్ లాలు,మండల నాయకులు కొండ అంజనేయులు,మండల ఉపాధ్యక్షుడు బోయిని భీమయ్య,పాత్రికేయులు విజయ్ ,రమేష్,పగిడాల నర్సిములు,రాజు,చెన్నయ్య,బైరం వెంకటయ్య,మోత్కూరి శ్రీను వాసులు,పర్వతపురం శ్రీశైలం,చావల తిరుపతయ్య,శావుకు శ్రీనివాస్,గుడిసె చందు,నవాబ్‌పేట మహేందర్,బైరం కేషవులు,కె.ధనుంజయ్,కొడిగె చంద్రమౌళి,జిల్లెల అంజిలయ్య, లక్ష్మయ్య,కొత్తపేట శివయ్య,తదితరులు పాల్గొన్నారు.

తాండూరు జిల్లా ఆసుపత్రి సేవలు బేష్ .!

జిల్లా ఆసుపత్రిని సందర్శించిన కాయకల్పా అధికారులు.

- జిల్లా ఆసుపత్రిని సందర్శించి కాయ కల్పా అధికారుల బృదం

- జిల్లా ఆసుపత్రి సేవలపై ఖితాబు

తాండూరు, జూలై 23, ప్రభాతవార్త :

వికారాబాద్ జిల్లా తాండూరులోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి సేవలు బేష్ అంటూ కాయకల్పా అధికారుల బృదం సభ్యులు, అమీర్‌పేట్ ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ దశరథ ఖితాబిచ్చారు. మంగళవారం తాండూరు పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రితో పాటు పట్టణ శివారులోని మాతా శిశు ఆసుపత్రిని కాయ కల్పా అధికారుల బృదం సందర్శించారు. ఆసుపత్రిలోని ప్రతి వార్డును క్షుణ్ణంగా పరిశీలించారు. జిల్లా ఆసుపత్రి, ఎంసీహెచ్ ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న సేవలపై ఆరాతీశారు. ఆసుపత్రిలో రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంకు, ల్యాబ్, ఆపరేషన్ థియేటర్, జనరల్ వార్డు, ఔట్ పేషేంట్ వార్డు, తదితర వార్డులను సందర్శించి పరిశీలించారు. సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న సేవలను, పరిసరాలను పరిశీలించి ఖితాబిచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ దశరథ్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వ జిల్లా ఆసుపత్రులలో కాయకల్పా అవార్డు ఎంపికలో భాగంగా జిల్లా ఆసుపత్రులను పరిశీలించేందకు నియమించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో తాండూరులోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని సందర్శించడం జరిగిందని అన్నారు. హైదరాబాద్‌తో పాటు ఉమ్మడి జిల్లాలో 15జిల్లా ఆసుపత్రిలలో ఇప్పటి వరకు 4 జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలను సందర్శించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం తాండూరులోని జిల్లా ఆసుపత్రిలో సేవలు బేసుగ్గాఉన్నాయని అన్నారు. జిల్లా ఆసుపత్రిలో వైద్య సేవలు, రికార్డులు, పరిసరాలు, వైద్యులు, సిబ్బంది పనితీరు బాగుందని ఖితాబిచ్చారు. తాండూరు జిల్లా ఆసుపత్రి కాయ కల్పా అవార్డు ఎంపికలో ముందువరుసలో ఉండవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా ఆసుపత్రి కాయకల్పా అవార్డుకు ఎంపికైతే ఆసుపత్రి అభివృద్ధికి రూ.60లక్షల వరకు నిధులు మంజూరైతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ మూర్తి, వైద్యులు డాక్టర్ ఆనంద్ గోపాల్‌రెడ్డి, డాక్టర్ దరిమిది రవిశంకర్, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

జిల్లా ఎస్పీని కలిసిన డిబీఎంసి సభ్యులు దస్తప్ప

కొడంగల్,జూలై 23ప్రభాతవార్త

వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డిని ఎస్పీ,ఎస్టీ,మానిటరింగ్ కమిటీ సభ్యులు కె.దస్తప్ప మరా ద్య పూర్వకంగా కలిశారు.రెండవ సారి డివీఎంసీ సభ్యడిగా ఎన్నికైన దస్తప్ప మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో కలిసినట్లు తెలిపారు.

కంది పంటలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు

హస్నాబాద్‌లో కందిపంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

కొడంగల్,జూలై 23ప్రభాతవార్త

కొడంగల్ నియోజకవర్గంలోని హస్నాబాద్ గ్రామంలో కంది పంట ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సుధాకర్,ఏరురువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ లక్ష్మణ్,డాక్టర్ యమునారెడ్డిలు మంగళవారం కంది పంటలను పరిశీలించారు.ఇందులో భాగంగా కంది పంటకు గొడ్డు తెగులు(స్టీరిలిటీ మొజైక్)ను గమనించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఈ తెగులు చాలా ఉధ్రుతంగా ఒక వారం రోజుల్లో పొలం అంతటా చాలా తొందరగా కంది పంటలు వేసిన పొలాల్లో వ్యాప్తి చెందే గుణం కలిగి ఉంటుందన్నారు.తద్వారాఇ చాలా వరకు పంట దిగుబడి తగ్గించి అపార నష్టాన్ని కలిగిస్తాయని అన్నారు.ఇందుకుగాను రైతులు అప్రమత్తంగా ఉంటూ ఈ తెగులును అతి త్వరగా నివారించుకోవాలంటూ రైతులకు సలహాలు,సూచనలు చేశారు.ఈ వ్యాధి సోకిన పిలాల్లోని కంది మొక్కలను సమూలంగా ఏరి పరాయాలని,ఆరోగ్య కరమైన మొక్కలను రక్షించుకోవడానికి డైకోఫోల్ 3-5 గ్రాములు లీటర్ నీటికి లేదా వెట్టబుల్ సల్ఫార్ 3 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు.అనంతరం వారం రోజుల వ్యవధిలో మరియొక్క సారి పిచికారీ చేసి నివారించుకోవచ్చాన్నారు.ఈ తెగులు యొక్క వ్యాప్తిని క్రమం తప్పకుండా కందివేసిన రైతులు తమ తమ పొలాలనుగమనిస్తు తగు సూచనలు పాటించి నివారించుకోవాల న్నారు.కార్యక్రమంలో ఏడీఏ శంకర్ రాథోడ్,ఏఈఓ పావని,రైతులు మల్లయ్య, బుగ్గప్ప,నర్సింహులు,చిన్న అంజిలప్ప తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా కిష్టయ్య

మేడ్చల్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా బి.కిష్టయ్యకు నియామకపత్రాన్ని అందజేసిన డిఇఓ విజయకుమారి,పాల్గొన్న ఉపాధ్యాయ నాయకుల, పిఇటిల దృశ్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 23, ప్రభాతవార్త

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా నూతన ఆర్గనైజింగ్ సెక్రటరీగా బి.కిష్టయ్య (పిడి) నియమితులయ్యారు. జిల్లా పరిధిలోని మౌలాలి ప్రభుత్వ పాఠశాల ఫిజికల్ డైరక్టర్‌గా ఉన్న బి.కిష్టయ్యను 2024-2025 సంవత్సరానికి జిల్లా ఎస్‌జిఎఫ్ నూతన ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించారు. ఆయన డిఇఓ విజయకుమారి నుంచి నియామపత్రాన్ని స్వీకరించారు. ఎస్‌జిఎఫ్ ద్వారా నిర్వహించే క్రీడలను సక్రమంగ నిర్వహించాలని, విద్యార్థులు క్రీడారంగంలో రాణించేలా కృషి చేయాలని ఆయనకు డిఇఓ సూచించారు. డిఇఓతో పాటు పలువురు ఉపాధ్యాయ నాయకులు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎడి లింగానందం, జిహెచ్ఎం మౌలాలి సురేశ్, పిఇటిఎ టిఎస్ సెక్రటరీ జి.సత్తిరెడ్డి, మాజీ ఎస్‌జిఎఫ్ సెక్రటరీ డి.ప్రభాకర్‌రెడ్డి, జి.మదన్‌మోహన్‌రెడ్డి, టి.శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

కీసర,జులై23,ప్రభాతవార్తఃఃరైతు భీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయా ధికారి మాధవిలత తెలిపారు. మంగళవారం ఆమే మాట్లాడుతూ జూన్ 28వ తేదీ వరకు పట్టాపాసు పుస్తకం వచ్చిన కొత్త రైతులకు,ఇంత వరకు రైతు భీమా చేసుకోకపోయిన రైతు లు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.రైతులు దరఖాస్తు ఫారం,రైతు పట్టాదారు పాసుపుస్తకం,రైతు ఆధార్ కార్డు,నామిని ఆధార్‌కార్డులతో ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.18 నుండి 59 సంవత్సరాల లోపు గల రైతులు 14 ఆగస్టు 1965 నుండి 14 ఆగస్టు 2006 మద్యలో పుట్టిన రైతులు మాత్రమే ఈ రైతు భీమాకి అర్హులని తెలిపారు.రైతు భీమా ధరఖాస్తు చేసుకోవడానికి ఆఖరి తేదీ ఆగస్టు 5వ తేదీ 2024 అని తెలిపారు.గతంలో భీమా ఉన్న రైతులు మరలా ధరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు.ఏమైనా మార్పులు,చేర్పులు ఉంటే (ఆధార్ లేదా నామిని చనిపోతే) మార్పుల కొరకు మాత్రం జులై 30వ తేదీ వరకు చేసుకోవచ్చని తెలిపారు.

రోగులకు మొరుగైన వైద్య సేవలు అందించాలి

-సిహెచ్‌సిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

ఘట్‌కేసర్ సామాజిక ఆసువత్రిలో రోగులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ గౌతమ్

ఘట్‌కేసర్, జూలై 23, ప్రభాతవార్త: ప్రస్తుత వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా వ్యాధులు వ్యాపిస్తున్నాయని దోమల నివారణ పట్ల నిర్లక్ష్యం చేయకూడదని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు అన్నారు. ఘట్‌కేసర్‌లోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆయన అకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలు, వార్డులను ఆయన సందరి ్శంచి నిర్వహణపై ఆరా తీశారు. ఓపీ, ల్యాబ్, ఐసీయూ, ఆక్సిజన్ యూనిట్, ఎక్స్ రే, ప్రసూతి రూమ్, ప్రత్యేక నవజాత శిశువు, బాలింతలు, పురుషులు, మహిళలు, పిల్లల వార్డులను సందర్శించారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది, మందుల సరఫరా, ఇతర సదుపాయాలపై సూపరింటెండెంట్ కోట్యానాయక్‌ను అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ రిజిస్టర్లను పరిశీలించి ఎలిస పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, ఈఎన్‌టి విభాగాన్ని విస్తృత పరచాలని సూచించారు. ప్రసూతిపొందిన మహిళలతో మాట్లాడి వైద్య సేవలు అందుతున్న తీరును తెలుసుకున్నారు. డయాలసీస్ విభాగాన్ని పరిశీలించి వెయిటింగ్ లిస్టులో ఉన్న రోగుల సంఖ్యపై ఆరా తీశారు. రక్తనిధిని సందర్శించి స్టాక్ లభ్యతను తనిఖీ చేసి బ్లడ్ కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. డెంగ్యూ, మలేరియా వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని, ప్రాణాంతకమైన వ్యాధులు దోమల వల్ల వస్తాయని వాని నివారణకు ఇంటి పరిసరాలను శుభ్రంగా చూసుకోవాలన్నారు. తొట్లు, పూల కుండీలు, పాత బకెట్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, కలెక్టర్ వెంట డిఎంహెచ్ఓ డాక్టర్ టి.రఘునాధస్వామి, సూపరింటెండెంట్ వి.కోట్యానాయక్, ఘట్‌కేసర్ మున్సిపల్ ముల్లి పావని జంగయ్యయాదవ్, కమీషనర్ ఎండి.సాబేర్‌ఆలీ, తహశీల్దార్ రజిని, ఎంపిడిఓ గీతారెడ్డి, వైద్యులు, సిబ్బంది ఉన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

మొక్కలు పంపిణీ చేస్తున్న వైఎస్‌వైర్మన్ మాధవరెడ్డి

ఘట్‌కేసర్, జూలై 23, ప్రభాతవార్త: మొక్కలు నాటి వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు కృషి చేయాలని మున్సిపల్ వైఎస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 9వ వార్డు పరిధిలోని ఇడబ్ల్యుఎస్‌కాలనీలోని వివేకానంద కమ్యూనిటీహాలులో మంగళవారం వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వైఎస్ చైర్మన్ మాధవరెడ్డి చేతుల మీదుగా ప్రజలకు వివిధ 5 రకాల మొక్కలను పంపిణీ చేశారు. ప్రతిఒక్కరూ తమ ఇంటి ఆవరణలో మొక్కలు నాటి సంరక్షించాలని ఆయన సూచించారు. కాలనీల్లో పచ్చధనం-పరిశుభ్రతను పెంపొందించేందుకు సిబ్బంది కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ వార్డుసభ్యురాలు అబ్బగోని మీనాగౌడ్, నాయకులు బండారు రాందాస్, ఎండి.నజీర్, రాజాచారి, లక్ష్మయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

ఘట్‌కేసర్, జూలై 23, ప్రభాతవార్త:

ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలో పలు చోట్ల జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని 11వ వార్డు కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్ మున్సిపల్ కమీషనర్ ఎండి.సాబేర్‌ఆలీకి ఫిర్యాదు చేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 11వ వార్డు పరిధిలోని సర్వేనంబర్లు 310, 400 లలోని రంగారెడ్డి నగర్‌కాలనీలో ఏలాంటి అనుమతి లేకుండా పెంట్‌హౌస్ నిర్మిస్తున్నారని తెలిపారు. మాధవరెడ్డి వంతెన పక్కన సర్వేనంబర్లు 167/1, 167/2 లో నిర్మిస్తున్న గ్రూప్ హౌసింగ్ కన్‌స్ట్రక్షన్‌కు సరైన రోడ్డు లేదని, రైల్వే ట్రాక్ పక్కన ఉందని, మున్సిపల్ నిబంధల ప్రకారం రహదారి నుంచి 30 మీటర్ల దూరం నిర్మాణాలు చేయాల్సీ ఉండగా ఉల్లంఘించారని పేర్కొన్నారు. హెచ్‌ఎండిఏ, మున్సిపల్ నియమ, నిబంధనలను పట్టించుకోకుండా నిర్మాణాలు చేస్తున్న వారిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ మల్లేశ్ కమీషనర్‌కు విజ్ఞప్తి చేశారు.

ఈసి శేఖర్ గౌడ్‌కి నామినేట్ పదవి ఇవ్వాలి

-కాంగ్రెస్ సీనియర్ నాయకులు

ఆదిభట్ల జూలై23,ప్రభాతవార్త : ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఈసి శేఖర్ గౌడ్‌కు నామినేటెడ్ పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సమావేశమయ్యారు.మంచల్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ముద్దగోని జంగయ్య గౌడ్ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం పనిచేస్తూ ప్రజల మధ్య ఉంటున్న నాయకులకు సరైనా ప్రాధాన్యత ఇవ్వడం లేదు అన్నారు.ఎంతో మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కమ్యూనిస్టు పార్టీలతో పోరాటం చేసి ఆస్తులు సైతం పొగొట్టుకొని ఇప్పటికి కాంగ్రెస్ పార్టీ కోసం పని చేస్తున్న నిజమైన కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్తింపు లభించడం లేదని వాపోయారు.ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని సీనియర్ పార్టీ నాయకుడు ఈసి శేఖర్ గౌడ్‌కి నామినేటేడ్ పదవి ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచాల్ మండల ఎస్సీ సెల్ నాయకులు సేనావత్ శ్రీనివాస్ నాయక్,సభపత్ రామరావు నాయక్,మంచాల మండల ఎస్సీ సెల్ జిల్లా నాయకులు కొంకని మురళి ,మాజీ సర్పంచ్ సత్యం యాద్,వైయస్సార్ యువసేన నాయకుడు యాదగిరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యాన పంటలతోనే రైతు లాభాల బాట

-జిల్లా ఉద్యానవన అధికారి నీరజ గాంధీ

యాచారం జూలై23,ప్రభాతవార్త : ఉద్యానవన పంటలతో రైతులు లాభాలు బాటలు పొందవచ్చని జిల్లా ఉద్యాన అధికారి నీరజా గాంధీ పేర్కొన్నారు.మంగళవారం యాచారం మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామంలో ఆరుతడి పంటలు,ప్రాంతీయ పట్టు పరిశోధన కేంద్ర,ఉద్యాన ఆధ్వర్యంలో రైతులకు పంటలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు హాజరై రైతులకు పట్టు పరిశ్రహ ,పండ్ల తోటలు కూరగాయల పంటలపై మెలుకువలు చెబుతూ వారికి అవగాహన కల్పించారు.కార్యక్రమంలో కేంద్రీయ మెట్ట పరిశోధన హార్టికల్చర్ శాస్త్ర వేత్త శ్రీకృష్ణ,సంజయ్ కుమార్,ప్రమోద్,నవీన్,యాదయ్య, రాములు, పాల్గొన్నారు.

వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటుతున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర,జులై23,ప్రభాతవార్తఃఃవన మహోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు.మంగళవారం మున్సిపల్ పరిధిలోని 9వ వార్డు ఎస్వీనగర్ కాలనీలో శ్రీ సాయి అభయ ఆంజ

కాలుష్యం నుంచి మాగ్రామాలను కాపాడండి

సిఎం రేవంత్‌రెడ్డికి ఐదు గ్రామాల జెఎసి విజ్ఞప్తి

ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న రమాకాంత్ దండే,మహేష్, నాగరాజు, కిరణ్ తదితరులు

హైదరాబాద్,జూలై 23,ప్రభాతవార్త:

కాలుష్యంతో సతమతమవుతున్న తమ గ్రామాలను కాపాడాలని ముఖ్యంతి రేవంత్‌రెడ్డికి సంగారెడ్డిజిల్లా జిన్నారం మండలంలోని ఐదు గ్రామాల జేఏసీ ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల ఖజిపల్లి, గడ్డపోతారం, కిష్టయ్యపల్లి, అలీనగర్, గండిగూడెం జేఏసీ నాయకులు రమాకాంత్ దండే, మహేష్, నాగరాజు ,కిరణ్‌లు మాట్లాడారు. తమ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఫార్మా, కెమికల్ పరిశ్రమ నిబంధనలు పాటించకపోవడంతో ఆప్రాంతాలల్లో నివసిస్తున్న ప్రజలు, మూగజీవాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయన్నారు. నిబంధనల ప్రకారం పరిశ్రమల నుంచి వెలుబడే వ్యర్థాలను పూర్తిస్థాయిలో శుద్ది చేసి బయటికి వదలాల్సి ఉండగా ఎక్కడా అది జరగడం లేదని అన్నారు. పరిశ్రమల నుంచి వ్యర్థాలను నేరుగా బయటకు వదులుతుండటంతో వాయు కాలుష్యంతో పాటు చెరువులు, భూమి కూడా కాలుష్యకారకంగా మారుతుందన్నారు. దీంతో తమ గ్రామాల ప్రజలు తీవ్ర అనారోగ్యాల భారీన పడటమే కాకుండా మూగజీవాలు అంతరించి పోతున్నాయ ని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే స్థానిక ఎమ్మెల్యే,ఎంపి ఇతర ప్రజాప్రతిని ధులను కలిసి విన్నవించినా స్పందన లేకుండా పోయిందని చెప్పారు. కాలుష్యా నికి కారణమవుతున్న 31ఫార్మా, కెమికల్ పరిశ్రమలను మూసివేయడం లేదా తమ ప్రాంతం నుంచి తరలించి తమను రక్షించాలని లేకుంటే పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ముందు పెద్దఎత్తున ధర్నా నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

వికసిత్‌భారత్ దిశగా కేంద్ర బడ్జెట్

హైదరాబాద్, జూలై 23, ప్రభాతవార్త: వికసిత భారత్ లక్ష్యంగా అడుగులేస్తున్న కేంద్ర సర్కార్ 2024-25 ఆర్థిక సంవత్సరంలో వార్షిక బడ్జెట్‌ను లోక్‌సభలో మంగళవారం ప్రవేశపెట్టారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా ఏడో సారి సమర్పించిన బడ్జెట్ ఇది. ఉపాధి కల్పన, రైతులు, మహిళలు, యువత, పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. ప్రభుత్వ ఆర్థిక కమిటీ అధికారి, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ పి.వి నారాయణరావు వివరాల ప్రకారం, ద్రవ్య లోటును 4.9శాతం తగ్గించినట్లు తెలుస్తోంది. జీడీపీపై 5శాతానికంటే తక్కువగా ఉండేలా ద్రవ్యలోటు ఉండడం మంచి పరిణామంగా మారింది. రానున్న ఆర్థిక సంవత్సరానికి ఈ సంఖ్య 4.5 శాతానికి చేరేలా లక్ష్యాన్ని నిర్దేశించుకోవడంతో దేశం ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఉపాధి కల్పనలో భాగంగా రానున్న 5 సంవత్సరాల్లో 20 లక్షల మంది నైపుణ్యతను కలిగిన విద్యార్థులను సిద్ధం చేయడంతో పాటు, 50 లక్షల ఉద్యోగాలను కల్పించే దిశగా అధికారులు ప్రణాళిక రచించారు. మరోపక్క మార్కెట్ విషయానికొస్తే, ఏంజెల్ ట్యాక్స్‌తో పాటు ఆర్థిక, ఆస్తుల లావాదేవీలపై వచ్చే లాభాల్లో మినహాయించే టాక్స్‌లు రద్దు చేయడం ఊరటనిచ్చినా, దీర్ఘకాలిక లాభాల్లోనూ, స్వల్పమైన లాభాల్లోనూ పన్ను శాతం పెంచడం నిరాశ కలిగించే అంశంగా మారింది. చారవాణులు, చార్జర్లపై కస్టమ్స్ సుంకాన్ని తగ్గించడంతో స్మార్ట్ ఫోన్ల ధరలు తగ్గే అవకాశం కనిపిస్తోంది. బంగారం, వెండిలపై కూడా కస్టమ్స్ డ్యూటీ తగ్గడంతో వాటి ధరల్లో కూడా మార్పు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే క్యాన్సర్ ఔషధాల్లో వస్తుసేవా పన్ను మినహాయించడంతో వ్యాధిగ్రస్థులకు ఊరట లభించినట్లైంది. అదే విధంగా తోలు పరిశ్రమ కోలుకునే విధంగా కస్టమ్స్ డ్యూటీ తగ్గడంతో చెప్పులు, బూట్ల ధరలు తగ్గే అవకాశం కనిపిస్తోంది. ఐతే ప్రత్యేక పన్నుల విధానంలో పాత పద్ధతుల్లో మార్పులు లేకపోయినా, కొత్త పద్ధతుల్లోని స్లాబుల్లో మార్పులు కనిపిస్తున్నాయి. రూ.3ల క్షల్లో ఆదాయం ఉంటే పన్ను ఉండదు. రూ. 3లక్షల నుంచి రూ.7లక్షల లోపు ఆదాయం ఉంటే 5శాతం పన్ను చెల్లింపు ఉంటుంది. రూ.7లక్షల నుంచి రూ.10 లక్షల లోపు ఆదాయ స్లాబులో 10శాతం పన్ను చెల్లింపు ఉంటుంది. రూ.10లక్షల నుంచి రూ.12లక్షల లోపు ఆదాయంలో పన్ను 15శాతం పన్ను చెల్లింపు ఉంటుంది. రూ.12 లక్షల నుంచి రూ.15 లక్షల లోపు ఆదాయం ఉంటే 20 శాతం పన్ను చెల్లింపు ఉంటుంది. రూ.15 లక్షలకు పైన ఆదాయం ఉంటే 30శాతం పన్ను చెల్లింపు ఉంటుంది. కాగా రూ.7లక్షల కంటే ఎక్కువ ఆధాయ మార్గం ఉన్న ఉద్యోగులకు మాత్రం ప్రస్తుతం ఉన్న ప్రామాణిక తగ్గింపు రూ.50వేల నుండి రూ.75వేలకు పెంచడం జరిగింది.

ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

చిక్కడపల్లి, జూలై 23ప్రభాతవార్త: ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లో ఓ గుర్తు తెలియని మృతదేహాన్ని మంగళవారం చిక్కడపల్లి పోలీసులు కనుగొన్నారు. క్రాస్‌రోడ్స్‌లోని మెట్రోపిల్లర్ నెంబరు 1098, 1099 సప్తగిరి గేటు బయట ఫుట్‌పాత్‌పై గుర్తు తెలియని పురుషుడి మృతదేహం పడి ఉన్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని శవాన్ని గాంధీఆసుపత్రి మార్చురీకి తరలించారు. మృతుడు 50 సంవత్సరాల వయస్సు కలిగి ఉంటాడనని, ఐదు అడుగుల ఎత్త, చామనఛాయ రంగులో ఉంటాడని, తెలుపురంగు షర్ట్, బ్లూకలర్ జీన్స్ ధరించి ఉన్నాడని పోలీసులు తెలిపారు. ఇన్‌స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య పర్యవేక్షణలో అడ్మిన్ ఎస్ఐ నాగరాజు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు. వివరాలు తెలిస్తే చిక్కడపల్లి పోలీసులకు సమాచారం అందించవచ్చు.

అక్కా, తమ్ముడు అదృశ్యం

గచ్చిబౌలి, జూలై 23 ప్రభాతవార్త

కాలేజీకి వెళ్తున్నామని చెప్పి ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన అక్కా, తమ్ముడు కనిపించకుండా పోయిన సంఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గోదావరి జిల్లా కలామండల్ ప్రాంతానికి చెందిన ఏ.నరేష్(32) నగరానికి వచ్చి మజీద్‌బండ పరిదిలోని ప్రభుపాద లేఅవుట్‌లో గల ఎంఆర్ ఎన్‌పై నిలయంలో నివాసం ఉంటూ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. కాగా నరేష్ తన మేనకోడలు హారిక(20)ను 2022లో వివాహం చేసుకున్నాడు. హారికతో పాటు ఆమె సోదరుడు ఫణీంద్ర(19) సైతం నరేష్‌తో పాటే నివాసం ఉంటున్నారు. హారిక, ఫణీంద్రల బాగోగులు, చదువులను చిన్నప్పటి నుంచి నరేష్ చూసుకున్నాడు. అక్కా, తమ్ముడు ఇద్దరు నగరంలోని ఓ కళాశాలలో చదువుకుంటున్నారు. కాగా ఈనెల 20వ తేదీన తాము కళాశాలకు వెళ్తున్నామని చెప్పి ఇంట్లో నుంచి వెళ్లిన వారు తిరిగి రాలేదు. ఇంట్లో వెదికి చూడగా, తమ గురించి వెదుకవద్దని, తాము ఇళ్లు విడిచి వెళ్లిపోతున్నామని రాసి పెట్టి ఉంచారు. కాగా హారిక, ఫణీంద్రల కోసం చుట్టుప్రక్కల ప్రాంతాల్లో, తెలిసిన వారి వద్ద గాలించినా ఫలితం లేకపోవడంతో నరేష్ వారు చదువుతున్న కళాశాలకు వెళ్లి విచారించాడు. హారిక, ఫణీంద్రలు సదరు కళాశాలలో చదువుకోవడం లేదని తెలియడంతో మంగళవారం గచ్చిబౌలి పోలీసులను ఆశ్రయించాడు. ఈమేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

నకిలీ ఫార్మా కంపెనీ ముసుగులో కోట్లు కొల్లగొట్టిన నిందితుడి అరెస్టు

హైదరాబాద్, జూలై 23, ప్రభాతవార్త: ఫార్మాకంపెనీలో పెట్టుబడుల పేరుతో రూ.4కోట్లు కొల్లగొట్టి పరారైన నిందితుడిని సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం పోలీసులు అరెస్ట్ చేశారు. డిప్యూటీ పోలీస్ కమీషనర్ కె.ప్రసాద్ వివరాల ప్రకారం, బోరబండకు చెందిన రెండ్ల అజయ్ కుమార్ నకిలీ ఫార్మా కంపెనీ పెట్టి 35 మంది నుంచి భారీ మొత్తంలో పెట్టుబడులు కాజేసి పరారయ్యాడు. ఈ మోసానికి గానూ తొలుత అతడు 2020 సంవత్సరంలో ఆల్మైటీ పేరుతో ఒక నకిలీ ఫార్మాసుటికల్ సంస్థను స్థాపించి, లోన్ల రూపంలో పలువురి నుంచి భారీ మొత్తంలో డబ్బు తీసుకున్నాడు. వారికి 10 శాతం లాభాలు ఇచ్చే విధంగా బాండ్ పేపర్ల మీద అగ్రిమెంట్ చేసుకున్నాడు. దాని ప్రకారం వారందరికీ పెట్టుబడిపై 10 శాతం పంచి నమ్మకాన్ని చొరగొన్నాడు. అనంతరం వారి ద్వారా వచ్చిన మరింత మంది నుంచి లోన్ల రూపంలో రూ.4.5కోట్లు తీసుకుని పరారయ్యాడు. ఈ క్రమంలో ఆల్మైటీ ఫార్మాసుటికల్ సంస్థ అనేదే లేదని తెలుసుకున్న 35 మంది బాధితులు సైబరాబాద్ పోలీసులను ఆశ్రయించగా ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు పరారీలో ఉన్న నిందితుడిని అరెస్ట్ చేసి దర్యాప్తు చేపట్టారు.

సొంత డబ్బులతో రోడ్లపై గుంతలు మూయిస్తున్న స్వచ్చంద సంస్థ

- స్వచ్చంద సంస్థ ప్రతినిధులను అభినందించిన మాజీ మంత్రి కెటిఆర్

మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని మహాత్మాగాంధీ పార్కు

నార్సింగి, జూలై 23 ప్రభాతవార్త : రోడ్లపై ఏర్పడ్డ గోతల కారణంగా ఇటీవల పుప్పాలగూడ గ్రామం మాజీ సర్పంచ్ కుమారుడు దుర్మరణం పాలయ్యాడు. చేతికి అంది వచ్చిన చెట్టంత కుమారుడు మరణించడం పట్ల ఆ యువకుడి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ఇలాంటి దుర్ఘటనలు జరుగకుండా ఉండాలని "ది సిటిజెన్స్ కౌన్సిల్" స్వచ్చంద సంస్థ ఉప కార్యదర్శి బొమ్మ ఉపేంద్రనాథ్‌రెడ్డి తన సొంత నిధులతో రోడ్లపై ఏర్పడ్డ గోతులను మూయించే మంచి కార్యక్రమంకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగానే గత గురువారం ఈవివి కాలనీలో రూ.3లక్షలను వెచ్చించి రోడ్లపై ఏర్పడ్డ గోతులు మూయించే కార్యక్రమంను ప్రారంభించారు. మంగళవారం అల్కాపూర్ రోడ్డు నెంబర్ 25.లోని అనూహర్ హోస్ నుంచి మహాత్మాగాంధీ పార్కు వరకు ఉన్న రోడ్డుపై గుంతలు మూసివేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కేటీఆర్ స్వచ్చంద సంస్థ ప్రతినిధుల బృందం పనితీరును ప్రశంసించారు. ఇలాంటి మంచి పనులు చేసి మరికొంత మందికి ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఇతర కాలనీల ప్రతినిధులు మమ్ములను కలిస్తే ఆయా కాలనీల్లో సైతం మా సొంత డబ్బులు వెచ్చించి రోడ్లపై ఉన్న గోతులు పూడ్చి వేయించేందుకు సిద్దంగా ఉన్నామని ఉపేంద్రనాథ్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బిట్టు వద్యారావ్, ఆలస్యం నవీన్ కుమార్, ది సిటిజెన్స్ కౌన్సిల్ కార్యదర్శి షేక్ ఆరిఫ్ మహ్మద్, ఉపాధ్యక్షులు అందె లక్ష్మణ్, స్థానికులు జగన్ తదితరులు పాల్గొన్నారు.

రూ. 21 లక్షల విలువైన సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్న రైల్వే పోలీసులు

స్వాదీనం చేసుకున్న సెల్ ఫోన్లను యజమానులకు అందజేస్తున్న రైల్వే ఎస్పీ చందనాదీప్తి

తార్నాక జులై 23 ప్రభాతవార్త :

దొంగతనాలను అరికట్టేందుకు రైల్వే పోలీసులు నిరంతరం పనిచేస్తున్నారని రైల్వే ఎస్పీ చందనా దీప్తి పేర్కొన్నారు. రైళ్లలో చోరీలు, స్నాచింగ్, పోగోట్టుకున్న రూ. 21లక్షల విలువగల 210 సెల్‌ఫోన్లను జీఆర్పీ పోలీసులు స్వాదీనం చేసుకొని సంబంధీత యజమానులకు వాటిని మంగళవారం అప్పగించారు. ఈ మేరకు లాలాగూడలోని రైల్వే ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సికింద్రాబాద్ రైల్వే ఎస్పీ చందనా దీప్తి వివరాలను వెల్లడించారు. సెల్‌ఫోన్ల దొంగతనాలను అరికట్టేందుకు రైల్వే స్టేషన్లు, రైళ్లలల్లో ఇతర రైల్వే ప్రాంగణాల్లో నిఘా ముమ్మరం చేసినట్లు చెప్పారు. ఎవరైనా ప్రయాణికులు పోగొట్టుకున్న, చోరీలకు గురైన వాటిని రికవరీ చేసేందుకు జీఆర్‌పీ కృషి చేస్తుందన్నారు. ఇటీవల వివిద సందర్భాల్లా తస్కరించబడిన 210 సెల్‌ఫోన్లను కేవలం రెండు నెలల వ్యవదిలోనే గుర్తించి స్వాదీనం చేసుకున్నామన్నారు. తెలంగాణా రాష్ట్రంమే కాకుండా కేరళ, యూపి. కర్ణాటక, ఎంపి. భీహార్, తమిళనాడు, ఏపి రాష్ట్రాలకు వెళ్లి చోరీలకు గురైన ఫోన్లను స్వాదీనం చేసుకున్నట్లు ఎస్పీ వెల్లడించారు. నిందితులను త్వరలో పట్టుకుంటామని చెప్పారు. ఆయా ప్రాంతాల్లో స్వాదీనం చేసుకున్న సెల్‌ఫోన్లను యజమానులకు అప్పగించినట్లు చెప్పారు. ప్రయాణికులు రైళ్లలో ప్రయాణిస్తున్న సమయాల్లో జాగ్రత్తలను తీసుకోవాలని సూచించారు. రైల్వే ఐజీ కె.రమేష్‌నాయుడు పర్యవేక్షణలో సెల్‌ఫోన్లను స్వాదీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో రైల్వే డీఎస్పీ జావేద్, ఇన్స్‌పెక్టర్ ఎల్లప్ప, సాయి ఈశ్వర్ గౌడ్, ఎస్సైలు పాల్గొన్నారు.

కార్మికుల మహాధర్నాను జయప్రదం చేయండి : పర్వతాలు

నార్సింగి, జూలై 23 ప్రభాతవార్త : రాజధాని హైదరాబాద్‌లో పని చేస్తున్న భవన నిర్మాణ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 26.వ,తేదీన ఇందిరాపార్కు వద్ద జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పర్వతాలు పేర్కొన్నారు. మంగళవారం ఆరెమైసమ్మ ఆలయం వద్ద ఉన్న కార్మికుల అడ్డా వద్ద ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ కార్మికులు రెక్కలు ముక్కలు చేసుకొని పని చేయడం వల్లనే అందమైన భవనాలు నిర్మితం అవుతున్నాయన్నారు. అద్దెలు కట్టలేని దుస్థితిలో కార్మికులు ఉన్నారని, దుర్భర జీవితంను గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని, కూలీల అడ్డాలలో భోజనం, మంచినీరు, మరుగుదొడ్ల వసతిని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేష్, సభ్యులు స్వామి, ప్రభు, బాబుమియ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా జెపిఎల్ టి20 పోటీలు

హైదరాబాద్,జూలై 23,ప్రభాతవార్త:

కెఎస్‌జీ జర్నలిస్ట్ ప్రీమియర్ లీగ్ (జెపిఎల్)టోర్నమెంట్ ఉత్సాంగా సాగుతుంది. ఈటోర్నిలో ఎబిఎన్-బిగ్‌టివిజట్లు సెమీఫైనల్‌కు చేరుకున్నాయి. మంగళవారం విజయానంద్ గ్రౌండ్‌లో జరిగిన తొలిమ్యాచ్‌లో బిగ్‌జట్టు విజెడీ పద్ధతిలో 16పరుగులకు వి6పై నెగ్గింది. తొలుత బ్యాటింగ్ చేసిన బిగ్‌టివి జట్టు 12ఒవర్లలో 2వికెట్ల నష్టానికి 87పరుగులు చేసింది. వర్షంతో మ్యాచ్ నిలిచిపోయే సరికి క్రీజ్‌లో శ్రీరామ్ (24), రాణాప్రతాప్(3) ఉన్నారు. వీజెడి ప్రకారం లక్ష్యాన్ని 12ఒవర్లలో 94పరుగులుగా లెక్కగట్టగా లక్ష్యచేధనలో వీ6జట్టు ఒవర్లన్నీ ఆడి 9వికెట్ల నష్టానికి 77 పరుగులు చేసి పోరాడి ఓడించింది. మూడు కీలక వికెట్లు తీసిన ఎస్.సుధకు ప్లేయర్ ఆఫ్ దమ్యాచ్ అవార్డు లభించింది. మరోమ్యాచ్‌లో ఎబిఎన్ జట్టు 42పరుగుల తేడాతో జి-కింగ్స్‌జట్టుపై విజయం సాధించింది. ఈవర్ష ప్రభావిత మ్యాచ్‌లో టాస్‌నెగ్గి తొలుత బ్యాటింగ్ చేసిన ఎబిఎన్ నిర్ణీత 15ఒవర్లలో 7వికెట్ల నష్టానికి 147 పరుగులు చేసింది. ఓపెనర్ దిలీప్ (48) త్రుటిలో అర్ధసెంచరీ చేజార్చుకోగా ,వన్‌డౌన్ బ్యాటర్ అబ్దుల్ షుకూర్ (29), మిడిలార్డర్ బ్యాటర్ రవి (31) రాణించడంతో భారీ స్కోర్ చేయగలిగింది. ఛేధనలో జికింగ్స్‌జట్టు 15ఒవర్లలో 105 పరుగులు మాత్రమే చేయగలిచింది. దీంతో 29పరుగులతోపాటు రెండు వికెట్లు తీసిన ఎబిఎన్ ఆల్‌రౌండర్ అబ్దుల్ షుకూర్‌కు ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు లభించింది.

చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ అమ్మ వారికి బంగారు బోనం సమర్పణ

చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ అమ్మ వారికి బంగారు బోనం సమర్పిస్తున్న దృశ్యం

చార్మినార్,జూలై 23 ప్రభాతవార్త : ఆషాడమాసం బోనాల జాతర ఉత్సవాలు సందర్భంగా మంగళవారం భాగ్యనగర్ శ్రీ మహంకాళి జాతర ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి చైర్మన్ గాజుల అంజయ్య ఆధ్వర్యంలో చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ అమ్మ వారికి అత్యంత భక్తి శ్రద్దలతో బంగారు పాత్రలో నైవేద్యం, పట్టు వస్త్రాలు,వడి బియ్యం సమర్పించారు.మీరాలంమండిలోని శ్రీ మహంకాళ్వేర దేవాలయంలో అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రారంభమైన ఊరేగింపు చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ అమ్మ వారి దేవాలయం వరకు కొనసాగింది.ఈ కార్యక్రమంలో ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి చైర్మన్ గాజుల అంజయ్య,ప్రతినిధులు సదానంద్ యాదవ్,మధుసూధన్ యాదవ్, అనంతోజు హంసరాజ్,కాట రమేష్, రాయికోట్ బాబు రాజా,పారసాని వెంకటేష్ పాల్గొన్నారు.

శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి మందిరంలో రుద్ర త్రిశతి హోమం

శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి మందిరంలో భక్తులు పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

చార్మినార్,జూలై 23 ప్రభాతవార్త : ఆషాడ మాసం బోనాల జాతర ఉత్సవాలు సందర్భంగా పాతబస్తీ హరిబౌలిలోని శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి మందిరంలో రుద్ర త్రిశతి హోమం, బిల్వార్చన పూజలు ఆలయ కమిటి కార్యనిర్వాహక కార్యదర్శి ఎప్.పి.క్రాంతి కుమార్,ఎస్.శైలజ దంపతులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్.పి. క్రాంతి కుమార్ మాట్లాడుతూ మందిరంలో అతనయంత వైభవంగా ఆషాడ మాసబోనాల జాతర ఉత్సవాలు జరుగుతున్నాయని తెలిపారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

-తెలంగాణ గౌడ కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ

సమావేశంలో మట్లాడుతున్న తెలంగాణ గౌడ కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగోని బాల్‌రాజ్ గౌడ్ తదితరులు

హైదరాబాద్, జూలై 22 ప్రభాతవార్తః

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు గౌడ కల్లుగీత వృత్తిదారులకు పలు హామీలను ఇచ్చారని వాటిని వెంటనే అమలు జరపాలని తెలంగాణ గౌడ కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగోని బాల్‌రాజ్ గౌడ్, రాష్ట్ర కన్వినర్ ఆయిలి వెంకన్న గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ యెలికట్టి విజయ్‌కుమార్ గౌడ్‌లు డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నెరవేర్చుతామని పలు హామీలు ఇచ్చారని తెలిపారు. గౌడ కల్లుగీత వృత్తిదారులు వృత్తిలో మరణించిన వారికి రూ. 5లక్షలు నుంచి రూ. 10లక్షలు నష్టపరిహారం, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరుతో జనగామ జిల్లా ఏర్పాటు చేస్తామని, ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం ఏర్పాటు, మద్యం షాపులలో వైన్స్, బార్లలో గౌడలకు 25శాతం రిజర్వేషన్, 50 సంవత్సరాలు పైబడిన కల్లుగీత వృత్తిదారులకు రూ. 4వేల16 పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చారని వాటిని వెంటనే నెరవేర్చాలని కోరారు. కల్లుగీ వృత్తిదారులకు సేఫ్టీ మోకులు అందజేస్తామన్నారన్నారు. తక్షణమే వాటిని అమలు జరిపి విజ్ఞప్తి చేశారు.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II, 1st Floor, Triveni complex, ABIDS AT HYDERABAD

O.A. No. 220 of 2024

Between :
The Federal Bank Ltd,
a company within the meaning of Companies Act, 2013 and a banking company within the meaning of Banking Regulation Act 1949 having its registered office at Alwaye, Kerala and carrying on business inter alia, through
a branch office at Alkapur Township, #7/16/1/2/11C, PN C1&C2, Sri Sai Meadows, Road No 8, Puppalaguda, Manikonda Alkapur Rangareddy - 500089
Rep. by its Senior Manager & Branch Head
.....Applicant

And
1. Mr.Hussain Peer, S/o Mohammed Ali Aged about 40years, Occ: Business, R/o 19 4 279 C 24, Mirsagar, Charminar, Falaknuma, Hyderabad-500053.
2.Mrs.Fatima Begum, w/o Hussain Peer, Aged about 38years, Occ: Business, R/o 19 4 279 C 24, Mirsagar, Charminar, Falaknuma, Hyderabad-500053
...Defendants

Whereas, the Hon'ble Tribunal is pleased to issue summons on the said Application u/s 19(4) of the RBD Act, 1993 filed against you for recovery of a sum of **Rs.28,44,033/-** together with future interest, costs and for other reliefs (application along with copies of documents etc.,annexed/can be obtained from the counsel).

In accordance with sub-section(4) of the section 19 of the Act, you the defendants are directed as under:-

1. To show cause within 30 days of the service of summons as to why the reliefs prayed for should not be granted;
2. to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
3. You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial No. 3A of the original application pending hearing and disposal of the Application for attachment of properties;
4. You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business and of the assets and properties specified or disclosed under serial No. 3A of the original application without the prior approval of the Tribunal;
5. You shall be liable to account for sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
6. You are also directed to file Written Statement with a copy thereof furnished to the applicant and to appear before The Debts Recovery Tribunal-II at Hyderabad on **27-08-2024 at 10:30 AM** failing which the application shall be heard and decided in your absence.

(BY ORDERS OF THE HON'BLE DRT-II, AT HYDERABAD)
N.V.SUBBARAJU, ADVOCATE
 # 6-4-471, Krishna Nagar Colony, Opp : Gandhi Hospital, Bholakpur, Secunderabad – 500 080
Phone : 9246580178; 29705178
Counsel for Applicant/Bank

DEBTS RECOVERY TRIBUNAL, HYDERABAD-1 3rd Floor, Triveni Complex, Hotel Palace Heights Building, Abids, AT HYDERABAD

O.A. No. 116 OF 2024

Summons under sub-section (4) of Section 19 of the Act, read with sub-ule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.

Union Bank, Of India
Vs
M/s Monish Fuel Station and others

To
1) M/s Monish Fuel Station,
Prop : Mrs Gangula Lavanya,
Female, Major, # 14-81/60/1, Plot No.26, Mallikarjuna Nagar, Opp Raghavendra Colony Bus Stop, Beeramguda, Ameenpur, Sangareddy-502032.
3) Mr Raj Manik Reddy @ A Raji Reddy, s/o Jogi Reddy, Male, Major, Flt 501, Sukhakartha Residence, Pothreddypally, Sangareddy- 502295, T.S ...Defendants.

SUMMONS / SUBSTITUTED SERVICE BY WAY OF PAPER PUBLICATION

Whereas, **O.A. No.116 of 2024** is listed before Registrar, DRT-I On : **28-06-2024.**
Whereas the Honourable Tribunal-1, is pleased to issue summons/ notice on the said Application U/s 19(4) of the Act, the above O.A filed against you for recovery of debt of **Rs.36,62,182-76/-** In accordance with Sub-section (4) of the Section 19 of Recovery of Debts Due to the Banks and Financial Institutions Act, 1993, you the defendants are directed as under :

i. To show cause with in thirty days of the service of the summons to you, why relief prayed should not be granted;
ii. To disclose particulars of the assets other than properties and assets specified by the Applicant under serial number 3A of the Original Application;
iii. You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the Original Application pending hearing and disposal of the Application for attachment of the properties;
iv. You shall not be transferred by way of sale, lease or otherwise except in the ordinary course of his business any of the assets over which security interest created and / or other assets and properties specified or disclosed under serial no. 3A of the Original Application without prior approval of the Tribunal;
v. You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the Bank or Financial Institutions holding security interest over such assets.

You are also directed to file written statement with a copy thereof furnished to the Applicant and to appear before the Registrar, Debts Recovery Tribunal-I, On - **08-08-2024 at 10-30 A.M,** failing which the Application shall be heard and decided in your absence.
Given under my hand and seal of the Tribunal on this the **28th Day of June 2024.**

Signature of the Officer Authorized to issue summons.

DEBTS RECOVERY TRIBUNAL - I, HYDERABAD (DRT-II) 1st FLOOR, TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD - 500001

Case No. OA/73/2024

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debts Recovery Tribunal(Procedure) Rule,1993

UNION BANK OF INDIA
VS
KOLIPAKA RANI

BETWEEN:
Union Bank of India
is a body corporate constituted under the Banking Companies (Acquisition & Transfer

ఉప్పల్ నల్ల చెరువులో గుర్రపు డెక్క తొలగింపు : డిసి అంజనేయులు

గుర్రపు డెక్క తొలగింపు పనులను పరిశీలిస్తున్న డిసి అంజనేయులు తదితరులు

ఉప్పల్, జూలై 23 ప్రభాతవార్త : ఉప్పల్ నల్ల చెరువులో గుర్రపు డెక్క తొలగింపు పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. నల్ల చెరువులో ఇటీవల కురిసిన వర్షానికి చెరువు మొత్తం గుర్రపు డెక్క ఏర్పడడంతోపాటు, చెరువులోకి కలుషిత నీరు వచ్చి చేరుతోంది. దీంతో అధికారులు చెరువు ప్రక్షాళకు శ్రీకారం చుట్టారు. గత ప్రభుత్వం హయాంలోనే చెరువు చుట్టూ ప్రత్యేకంగా బండ్ నిర్మాణం చేపట్టారు. అప్పటి మంత్రి తన్నీరు హరీష్‌రావు నల్ల చెరువును సందర్శించి చెరువును పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. చెరువు బండ్ పనులు చేపట్టడంతో మధ్యలో బోడుప్పల్ పరిధిలో కొన్ని వివాదాలు ఉండడంతో స్థానికులు కోర్టుకు వెళ్లారు. దీంతో బండ్ పనులు మధ్యలోనే ఆగిపోయాయి. సుమారు 40 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఉప్పల్ నల్ల చెరువు చుట్టూ అనేక అక్రమణలు కూడా వెలిశాయి. చెరువు బండ్ పక్కనే చిన్న చిన్న నిర్మాణాలు కూడా చేసి అందులో ఉంటున్నారు. వీటిని తొలగించకపోవడంతో మరికొందరు కూడా అక్రమ నిర్మాణాలు చేపట్టారు. ఇదిలా ఉండగా కొద్ది రోజుల నుంచి చెరువు ప్రక్షాళన పనులకు శ్రీకారం చుట్టారు. చెరువులో దోమల వ్యాప్తి చెందకుండా గుర్రపు డెక్క తొలగిస్తున్నామని, 40 శాతం పనులు పూర్తి చేసినట్లు డిసి అంజనేయులు తెలిపారు. గుర్రపు డెక్క తొలగించిన తర్వాత కూడా చెరువులోకి కలుషిత నీరు రాకుండా తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

పరిసరాల పరిశుభ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలి : కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి

ఎల్.బి.నగర్, జూలై 23 ప్రభాతవార్త: పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అప్పుడే వ్యాధుల బారి నుంచి తప్పించుకో గలుగుతామని సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. సరూర్‌నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో మంగళ వారం కార్పొరేటర్ పర్యటించి సమస్యలను పరిశీలించారు. ముఖ్యంగా దోమల వృద్ధికి పరిసరాలలో ఉన్న చెత్తాచెదారం నీటినిల్వే కారణమని ఆమె పరిశీలించారు. వృధా వస్తువులలో, ఖాళీ స్థలాలలో నీటినిలువ లేకుండా ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉంటేనే దోమల వ్యాప్తిని నిరోధించవచ్చన్నారు. జిహెచ్ఎంసితో కాలనీ ప్రజలు కూడా సహకరించాలని కోరారు.

జాతరకు రావాలని స్పీకర్‌కు ఆహ్వానం



స్పీకర్ ప్రసాద్‌కు మహంకాళి జాతర బ్రోచర్‌ను అందజేస్తున్న నిర్వాహకులు

సైదాబాద్, జూలై 23 ప్రభాతవార్త: శ్రద్ధాబాద్ మార్కెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదీన నిర్వహించే బోనాల ఉత్సవం, 29వ తేదీన నిర్వహించే ఘటాల ఊరేగింపుకు హాజరు కావాలని కోరుతూ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు నిర్వాహకులు సుభాష్ చందర్జీ, సంగోధి పరమేష్ కుమార్, కూసూరు సహదేవ్‌యాదవ్, కడారి రాంకుమార్‌లు ఆహ్వాన పత్రికను అందజేశారు. గత 45 సంవత్సరాలుగా శ్రద్ధాబాద్ మార్కెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహంకాళి జాతను నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది 46వ సంవత్సరం కూడా పెద్ద ఎత్తున జరుపడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు స్పీకర్‌కు వివరించారు.

పండుగలు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక



బోనాల చెక్కులు అందజేస్తున్న సామ సుందర్‌రెడ్డి

సైదాబాద్, జూలై 23 ప్రభాతవార్త: బోనాల పండుగ తెలంగాణా సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని యాకుత్‌పురనియోజకవర్గ బిఆర్ఎస్ ఇంఛార్జి సామ సుందర్‌రెడ్డి అన్నారు. బోనాల పండుగ సందర్భంగా సింగరేణి కాలనీకి చెందిన దేవాలయాల నిర్వాహకులకు జిహెచ్ఎంసి నుంచి వచ్చిన చెక్కులను సుందర్‌రెడ్డి మంగళవారం నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణాలో అతి పెద్ద పండుగ అని అన్నారు. పండుగలు మన సంస్కృతి సంప్రదాయాలను భావి తరాలకు తెలియజేయడానికి వారధులుగా నిలుస్తాయని అన్నారు. పండుగలను ప్రతి ఒక్కరు ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు.

గంగోత్రి లయన్స్ క్లబ్ అధ్యక్షురాలిగా స్వప్న

స్వప్నకు బాధ్యతలు అప్పగిస్తున్న డిస్ట్రిక్ గవర్నర్ మహేందర్‌రెడ్డి తదితరులు

మలక్‌పేట, జూలై 23 ప్రభాతవార్త: గంగోత్రి లయన్స్ క్లబ్ అధ్యక్షురాలిగా వల్లెం స్వప్న ఎన్నికయ్యారు. క్లబ్ 12వ ఇనస్టాలేషన్ కార్యక్రమంలో ఆమె బాధ్యతలు స్వీకరాఇంచారు. 320ఎ జిల్లా మొదటి లయన్స్ క్లబ్ గవర్నర్ డాక్టర్ మహేందర్‌రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా పేదలకు ఉచిత అన్నదాన, రక్తదాన, కంటి వైద్య శిబిరాలు, పేదలకు అవసరమైన నిత్యావసర వస్తువులు అందించడం జరగుతుందని తెలిపారు. క్లబ్‌లో చేరిన సభ్యులు వారు సంపాదనలో 10 శాతం పేదలకు వస్తు, సేవల రూపేణా అందిస్తున్నారని అన్నారు. క్లబ్ అధ్యక్షురాలిగా నూతనంగా ఎన్నికైన స్వప్న మాట్లాడుతూ తమ శక్తి మేరకు నగరంలో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. జోన్ ఛైర్మన్ వల్లెం భరత్‌రాజ్‌రెడ్డి మాట్లాడుతూ క్లబ్ సభ్యులందరికీ సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ ఛైర్‌పర్సన్ ఆనంద్ చెక్కిలా, సభ్యులు నరేష్, ప్రశాంత్, యాదయ్యగౌడ్, దామోదర్, లక్ష్మీ శ్రీంద్రాచారి, సతీష్, నరేష్, నాగరాజు, శోభాపతి తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కల బెడద నివారణ, సంరక్షణ అపెక్స్ కమిటీ మెంబర్‌గా పారిజాత

ఉన్నత స్థాయి సమావేశానికి హాజరైన బడంగ్‌పేట్ మేయర్ పారిజాత

సరూర్‌నగర్, జూలై 23 ప్రభాతవార్త: హైదరాబాద్‌తో పాటు శివారు ప్రాంతాల్లో వీధి శునకాల బెడద నివారణ, వాటి సంరక్షణ నిమిత్తం నగరంలోని సచివాలయంలో మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ ఆధ్వర్యంలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఏర్పాటు చేసిన అపెక్స్ కమిటీ సభ్యురాలిగా బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి నియమితులయ్యారు. జిహెచ్ఎంసి అధికారులు, బ్లూ క్రాస్ సొసైటీ ప్రతినిధులు, జంతు సంరక్షణ సంస్థల వారు పాల్గొన్న ఈ సమావేశంలో వీధి కుక్కల బెడద నివారణ చర్యలు, వాటి సంరక్షణపై చర్చించారు. ఈ నేపథ్యంలో వీధికుక్కలకు షెల్టర్లను ఏర్పాటు చేయాలని, వాటికి ఆహారం తదితర వాటిని చూడాలని సమావేశంలో నిర్ణయించారని మేయర్ తెలిపారు.

ప్రభుత్వ ఆయుర్వేద యునాని శాఖలలో సాధారణ బదిలీలు అన్యాయం



సమావేశంలో మాట్లాడుతున్న యాదిరెడ్డి, బాబూలాల్ తదితరులు

తుర్కయాంజాల్, జూలై 23 ప్రభాతవార్త: ప్రభుత్వ ఆయుర్వేద హోమియో యునాని శాఖలలో ప్రభుత్వం వారి జిఒ ప్రకారంగా 40 శాతం బదిలీలు జరగాల్సి ఉండగా ఎక్కువ స్థాయిలో బదిలీలు జరిగాయని సీనియారిటీ ప్రకారం కాకుండా లిస్ట్‌లో లేని వారికి కూడా బదిలీలు జరిగాయని అంతేకాకుండా హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో చేతి వాటం ద్వారా జోరుగా ట్రాన్సఫర్లు చేస్తున్నారని, వంటరి మహిళలు, మెడికల్ గ్రౌండ్ ఉన్నవారికి తీవ్ర అన్యాయం జరిగిందని దరఖాస్తు పెట్టుకున్న వారు తగు ఆధారాలు పెడుతున్న ఆధారాలను మాయం చేసి అర్హత లేనివారికి వారికి బధిలీలు చేస్తున్నారని, దూర ప్రాంతాలలో విధులు నిర్వహిస్తున్నవారికి తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వెలిబుచ్చారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా బంజారా సేవాసంఘ్ జాతీయ కోశాధికారి ఉద్యోగులకు జరిగే అన్యాయాలను అరికట్టి న్యాయం చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి, టీయుయఫ్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి అండేకర్ బాబులాల్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలన : శాంతిశేఖర్

ఓల్డ్ విలేజ్‌లో జరుగుతున్న పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పన్నాల

నాచారం, జూలై 23 ప్రభాతవార్త: నాచారం ఓల్డ్ విలేజ్‌లో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ పైపులైన్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ పరిశీలించారు. ఈ డ్రైనేజీ పనులు హనుమాన్ దేవాలయం నుంచి ప్రతిభా స్కూల్ వరకు కొత్తపైపులైన్ పనులు కొనసాగతున్నారు. ఈ పనులను మంగళవారం కార్పొరేటర్ అధికారులతో కలిసి పర్యవేక్షించరు. వారంలోగా ఈ పనులను పూర్తి చేసేలా తగిన జాగ్రత్తలను తీసుకుంటామన్నారు. పనులు పూర్తి అయిన వెంటనే సీసీ రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభిస్తామని స్థానికులకు కార్పొరేటర్ హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ వేణుగోపాల్, బీఆర్ఎస్ నాయకులు సాయిజన్ శేఖర్, మేకల ముత్యంరెడ్డి, విఠల్‌యాదవ్, కట్ట బుచ్చన్నగౌడ్ తధితరులు పాల్గొన్నారు.

ఓల్డ్ మలక్‌పేట పోచమ్మ ఆలయంలో ఘనంగా బోనాల ఉత్సవాలు ప్రారంభం

పూజలు నిర్వహిస్తున్న చొకి రవికుమార్, బాబు శ్రీనివాస్ తదితరులు

మలక్‌పేట, జూలై 23 ప్రభాతవార్త: ఓల్డ్ మలక్‌పేటలోని పోచమ్మ ఆలయంలో ఘనంగా బోనాల ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా దేవాలయంలో మలక్‌పేట ఉత్సవాల కమిటీ ఛైర్మన్ చొకి రవికుమార్, రాం చంద్రస్వామి ఆలయ మాజీఛైర్మన్ బాబు శ్రీనివాస్,శ్రీనివాస్‌గుప్త తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోనాల ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 29వ తేదీన బోనాల ఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చీపురు రాజారావుగౌడ్, రాజ్‌కుమార్, సుధాకర్, టిన్నుసింగ్ తదితరులు పాల్గొన్నారు.

మీర్‌పేట్ కార్పొరేషన్ ఆర్ఓ, మేనేజర్ బదిలీ

సరూర్‌నగర్, జూలై 23 ప్రభాతవార్త: మీర్‌పేట్ కార్పొరేషన్‌లో ఆర్ఓగా పని చేస్తున్న అంజన్‌రెడ్డి, మేనేజర్‌గా పని చేస్తున్న నూకల వెంకట్‌రెడ్డిలు బదిలీ అయ్యారు. గత కొన్నేళ్లుగా పని చేస్తున్న వీరిని అధికారులు బదిలీ చేశారు. ఈ నేపథ్యంలో అంజన్‌రెడ్డి పోచారం మున్సిపాలిటీగా రెవెన్యూ ఆఫీసర్‌గా వెంకట్‌రెడ్డి ఘట్కేసర్ మున్సిపాలిటీ మేనేజర్‌గా బదిలీ అయ్యి అక్కడ సోమవారం బాధ్యతలు చేపట్టారు.

కొత్త ఆర్ఓగా చంద్రశేఖర్‌రెడ్డి, మేనేజర్‌గా చంద్రప్రకాశ్‌రెడ్డి

కాగా మీర్‌పేట్ కార్పొరేషన్ రెవెన్యూ ఆఫీసర్‌గా డి.చంద్రశేఖర్‌రెడ్డి బదిలీపై వచ్చారు. బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో ఆర్ఓగా పని చేస్తున్న ఆయన బదిలీపై మీర్‌పేట్‌కు వచ్చి ఛార్జ్ తీసుకున్నారు. అదే విధంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మేనేజర్‌గా పని చేస్తున్న చంద్రప్రకాశ్‌రెడ్డి అక్కడి నుండి బదిలీపై మీర్‌పేట్‌కు వచ్చి బాధ్యతలు చేపట్టారు.

సమస్యల పరిష్కారానికి కృషి : సబితారెడ్డి

స్థానికులతో కలిసి సమస్యలు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

ఎల్.బి.నగర్, జూలై 23 ప్రభాతవార్త: డివిజన్‌లో ఎటువంటి సమస్యలున్నా వెంటనే పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని మహేశ్వరం ఎమ్మెల్యే పటోళ్ల సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఎన్టీఆర్‌నగర్‌లోని ప్రజలు డ్రైనేజీ, నీటిసమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమాచారం తెలిసిన ఎమ్మెల్యే బస్తీలో పర్యటించి స్థానిక ప్రజలను సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా డ్రైనేజీ, మంచినీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని సబితా దృష్టికి తీసుకురాగా వాటికి త్వరలో ప్రపోజల్ పెట్టి పూర్తి చేస్తామని వారికి హామీ ఇచ్చారు. కాలనీలో మిగతా సమస్యలను గుర్తించి ప్రణాళిక రూపొందించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గ ప్రధానకార్యదర్శి అరవిందర్‌శర్మ, డివిజన్ అధ్యక్షులు పెండ్యాల నగేష్, న్యకొండ శ్రీనివాస్‌రెడ్డి, గొడుగు శ్రీనివాస్, సాజిద్, కొంద్రు శ్రీనివాస్, శ్యామ్‌గుప్త, శ్రీమన్నారాయణ, వెంకటేష్‌గౌడ్, పెంబర్తి శ్రీనివాస్, స్వప్నరెడ్డి, శ్రీకాంత్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

బోనాల నిధులు విడుదల చేయాలి : చింతల



జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న అరుణసురేంద్రనాథ్‌యాదవ్

ఎల్.బి.నగర్, జూలై 23 ప్రభాతవార్త: బోనాల పండుగకు అవసరమైన నిధులను వెంటనే విడుదల చేయాలని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణసురేంద్రనాథ్‌యాదవ్ విజ్ఞప్తి చేశారు. బోనాల పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో డివిజన్ పరిధిలోని దేవాలయాలకు వెంటనే నిధులు విడుదల చేయాలని కోరుతూ మంగళవారం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్‌పాటిల్‌ను కలిసి కార్పొరేటర్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వచ్చే నెలలో బోనాల ఉత్సవాలు సందర్భంగా బోనాల ఏర్పాట్లకు నిధులని తొందరగా విడుదల చేయాలని, అలాగే అమ్మ వారికి బోనం సమర్పించే ఆడబిడ్డలకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా ఏర్పాట్లు చేయాలని కోరగా అందుకు స్పందించిన జోనల్ కమిషనర్ స్పందించి నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

శ్రీరమణపురంలో అభివృద్ధి పనులు : కార్పొరేటర్ రజితపరమేశ్వర్‌రెడ్డి



అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ రజితపరమేశ్వర్‌రెడ్డి తదితరులు

ఉప్పల్, జూలై 23 ప్రభాతవార్త : ఉప్పల్ డివిజన్‌లోని శ్రీ రమణపురం కాలనీలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను మంగళవారం స్థానిక కార్పొరేటర్ మందముల రజితరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ శ్రీరమణపురంలో తాగునీటి సమస్య లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని, కొత్త నీటి పైప్‌లైన్లు వేయిస్తున్నామని తెలిపారు. త్వరలోనే వరద నీటి కాలువ పనులతోపాటు, సిసి రోడ్డు పనులు చేపడుతున్నామని తెలిపారు. కాలనీలో ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల కోసం పనిచేసే వారికి గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రాములు, రాఘవేందర్,సాయిలు, లూకాస్, సత్తిరెడ్డి, సందీప్, సురేష్, సీతారామశర్మ, నరసింహారెడ్డి, బాబురావు, యాదగిరి, పాండు, సాయిబాబా, సంతోష్, యాదమ్మ, శ్యామల, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన గురుపౌర్ణమి వేడుకలు

ఎల్.బి.నగర్, జూలై 23 ప్రభాతవార్త: శ్రీగురుపూర్ణిమ మహోత్సవాలలో భాగంగా దిల్‌సుక్‌నగర్ శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన రథోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సి కృష్ణప్రసాద్, దేవాలయం కమిటీ చైర్మన్ శ్యామ్‌కుమార్, ప్రతినిధులు రఘుకుమార్, గుండా మల్లయ్య, బచ్చు గంగాధర్, వనం యాదయ్య, కిరణ్, రాజశేఖర్, ఆర్ఎస్.శంకర్‌రావు, పద్మాకర్ ఆత్రేయ పాల్గొన్నారు.

హైదరాబాద్ పాతబస్తీ బోనాల రోజే లెనిన్‌నగర్ బోనాలు: ఛైర్మన్ రాజుగౌడ్

కట్ట మైసమ్మ ఆలయం వద్ద సమావేశమైన ఛైర్మన్ రాజుగౌడ్ తదితరులు

సరూర్‌నగర్, జూలై 23 ప్రభాతవార్త: రాష్ట్రంలో చారిత్రాత్మక సుప్రసిద్ధ హైదరాబాద్ పాతబస్తీ మహంకాళీ బోనాల జాతర జరిగే ఈ నెల 28వ తేదీ ఆదివారం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని లెనిన్‌నగర్ కట్ట మైసమ్మ బోనాలు జరపాలని కట్ట మైసమ్మ, రక్త మైసమ్మ, పోచమ్మ ఆలయాల కమిటీ నిర్ణయించింది. ప్రతి సంవత్సరం లెనిన్‌నగర్ బోనాలు శ్రావణ మాసంలో జరగడం ఆచారంగా ఉండేది. అయితే కోవిడ్ వచ్చిన 2020వ సంవత్సరం నుండి లెనిన్‌నగర్ ప్రాంత ప్రముఖులు శ్రావణ మాసంలో కాకుండా ఆషాఢ మాసంలో జరిపిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో కట్ట మైసమ్మ ఆలయ ఆవరణలో సమావేశమైన వారు ఈ సారి కూడా హైదరాబాద్ లాల్‌దర్వాజా, పాతబస్తీ బోనాలు జరిగే రోజే లెనిన్‌నగర్ ప్రాంత బోనాలు జరపాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఈ నేపథ్యంలో అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తూ లెనిన్‌నగర్ ఏరియాలో చాటింపు వేయించారు.

కట్టమైసమ్మ,రక్త మైసమ్మ దేవాలయాల ఛైర్మన్‌గా దిండు రాజుగౌడ్...

లెనిన్‌నగర్‌లోని పురాతన కట్ట మైసమ్మ, రక్త మైసమ్మ దేవాలయాల ఛైర్మన్‌గా సీనియర్ నాయకుడు దిండు రాజుగౌడ్ నియమితులయ్యారు. సమావేశమైన స్థానికులు ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా సభ్యులుగా జఠావత్ శ్రీనివాస్‌నాయక్, జఠావత్ రవినాయక్, ఎన్.లక్ష్మణ్‌రావు, భీంరాజ్, బీచుపల్లి, గడియాల కృష్ణ, ప్రభు, మోహన్ నాయక్, వేముల నర్సింహ, దిండు భూపేష్‌గౌడ్, దిండు శంకర్‌గౌడ్, డి.స్వామిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్, సభ్యులు మాట్లాడుతూ బోనాలను శాంతియుతంగా వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు.

ఉప్పల్‌లో రోడ్డుపై చెత్త వేసిన ఆర్టీసి బస్ డ్రైవర్‌కు మున్సిపల్ అధికారుల జరిమానా

ఆర్టీసీ బస్సు డ్రైవర్‌ను జరిమానా వేస్తున్న మున్సిపల్ అధికారులు

ఉప్పల్, జూలై 23 ప్రభాతవార్త : ఉప్పల్ చౌరస్తాలో రోడ్డుపై చెత్త వేసిన ఆర్టీసీ బస్సు డ్రైవర్‌కు మున్సిపల్ అధికారులు జరిమానా విధించారు. వివరాలు ఇలా ఉన్నాయి. హనుమకొండ నుంచి ఉప్పల్‌కు వస్తున్న ఆర్టీసీ బస్సు డ్రైవర్ సురేష్ ఉప్పల్ చౌరస్తాకు రాగానే రోడ్డు పక్కన చెత్త వేశారు. దీంతో గమనించిన మున్సిపల్ సిబ్బంది బస్సును ఆపి బస్సు డ్రైవర్‌కు రూ.వంద జరిమానా విధించారు. ఆర్టీసి కండక్టర్ జరిమానా చెల్లించారు. రోడ్డుపై ఇషా రాజ్యంగా చెత్త వేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని శానిటేషన్ డిఇ చందన, సూపర్‌వైజర్ రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. ప్రజలు రోడ్డు పక్కన చెత్త వేయవద్దని, సిసి కెమెరాల ద్వారా నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా రేణుక ఎల్లమ్మ కళ్యాణోత్సవ జాతర



వేడుకలకు హాజరైన మల్‌రెడ్డి రాంరెడ్డితో కమిటీ సభ్యులు

హయత్‌నగర్, జూలై 23 ప్రభాతవార్త: హయత్‌నగర్ మండల తహశీల్దార్ కార్యాలయ ఆవరణలోని రేణుక ఎల్లమ్మ కళ్యాణోత్సవ జాతర వైభవంగా కొనసాగుతోంది. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు మంగళవారం కళ్యాణోత్సవ కార్యక్రమానికి తెలంగాణ రోడ్డు డెవెలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి హాజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు రాంరెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు ఎర్రరవీందర్, పిట్టల జంగం, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ సురేందర్‌రెడ్డి, దాచర్లపల్లి శ్రీపాల్‌రెడ్డి, పన్నాల జైపాల్‌రెడ్డి, ఈపూరి బద్రినాథ్, బండి సురేందర్, శివ, కిరణ్ పాల్గొన్నారు.

ఘనంగా తిలక్, ఆజాద్ జయంతి వేడుకలు

ఉప్పల్, జూలై 23 ప్రభాతవార్త : స్వాతంత్ర్య సమరయోధులు బాలగంగాధర్ తిలక్, చంద్రశేఖర్ అజాద్ జయంతి వేడుకలు మంగళవారం చిలుకానగర్‌లో ఘనంగా నిర్వహించారు. చిలుకానగర్‌డివిజన్ బిజెపిఅధ్యక్షుడు గోనె శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు గోనె అంజయ్య, పి.యాదగిరి, సతీష్‌శర్మ, కంచర్ల భరత్‌రెడ్డి, పుప్పాల వెంకటేశ్వర్లు, స్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు ప్రారంభించి దేశ ప్రజలలో చైతన్యం తెచ్చిన ఘనత అజాద్‌కే దక్కుతుందన్నారు. దేశంలో కోసం ఇద్దరు నేతలు చేసిన సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో బిజెపి నేతలు అంజయ్య, ప్రదీప్‌కుమార్, అశ్విన్‌కుమార్, రామరాజుయాదవ్, రాజేష్, ఆలే నరేందర్, పి.రాంరెడ్డి, కావలి నరసింహా, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు : కార్పొరేటర్ ఎం.రజితరెడ్డి

ఉప్పల్, జూలై 23 ప్రభాతవార్త : ఉప్పల్ డివిజన్‌లో ప్రజా సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటున్నామని స్థానిక కార్పొరేటర్ ఎం.రజిత పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం వార్డు కార్యాలయంలో పలువురు స్థానికుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రజాపాలనలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి సహకారంతో ఉప్పల్ నియోజకవర్గానికి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.

భక్తి శ్రద్ధలతో గురు పౌర్ణమి వేడుకలు

ఎల్.బి.నగర్, జూలై 23 ప్రభాతవార్త: నాగోల్ డివిజన్ జయపురి కాలనీలోని శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో చైర్మన్ వెంకట్‌రెడ్డి ప్రధానకార్యదర్శి కొర్వి జంగయ్య గుప్తా, కోశాధికారి రావుల రంజిత్‌గౌడ్, వ్యవస్థాపక అధ్యక్షుడు గుణగంటి రాములుగౌడ్, పలువురు భక్తులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : కార్పొరేటర్ పవన్‌కుమార్

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న పవన్‌కుమార్

ఎల్.బి.నగర్, జూలై 23 ప్రభాతవార్త: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ సూచించారు. శివగంగాకాలనీలో ఎంటమాలజీ ఆధ్వర్యంలో డెంగ్యూ, మలేరియా, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమంలో కార్పొరేటర్ పాల్గొని కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల ద్వారా మలేరియా, మెదడువాపు, చికెన్‌గున్య, వ్యాప్తి చెందే అవకాశం ఉందని, కాలనీలో దోమలు వ్యాప్తి చెందకుండా సంపులు, కూలర్లు, డ్రమ్ములు, పూలకుండీలు, పాతబడిన వస్తువుల్లో నీటినిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.వాతావరణ మార్పుల వల్ల గోరువెచ్చని నీటిని మాత్రమే తాగాలని, చెత్తాచెదారం